మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 05-12-2025 | సంపుటి : 14 | సంచిక :179 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 05-12-2025 | Volume :14 | Issue:179 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## కేసీఆర్ కుటుంబంలో కాసుల పంచాయితీ..



ఆదిలాబాద్, డిసెంబర్ 04 (నమస్తే హైదరాబాద్) : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన పాపం ఊరికే పోదని విమర్శలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో కాసుల పంచాయితీ తప్ప.. మరొకటి లేదని ఎద్దేవా చేశారు. ప్రజల సొమ్ము తిన్నవారు ఎవరూ బాగుపడే చరిత్ర లేదని హెచ్చరించారు. ఒక పెద్దాయన ఆదిలాబాద్‌కు దెయ్యంలా పట్టారని సెటైర్లు గుప్పించారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని.. వారింట్లో కాసులు కురిశాయని విమర్శించారు. ఆ ప్రాజెక్టు పేరు మారిందని, ప్లేన్ మారింది, అంచనాలు లక్ష కోట్లకు పెరిగాయని ఆరోపించారు. ఇవాళ (గురువారం) ఆదిలాబాద్‌లో సీఎం రేవంత రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొని ప్రసంగించారు. గత నిరంకుశ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపారని విమర్శించారు. గత పాలకులు ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలించారని ధ్వజమెత్తారు. విపక్ష నేతలను కలుపుకుని తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ సభల్లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ఎప్పుడైనా మాట్లాడే అవకాశం ఇచ్చారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సచివాలయానికి వెళ్తే గేట్లకు తాళం వేసి అడ్డుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పూర్తి చేసుకుంటోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఓటును ఆయుధంగా మార్చి ప్రజాపాలన తీసుకువచ్చారని తెలిపారు రెండేళ్లలో ఏరోజూ తాను విశ్రాంతి తీసుకోలేదని చెప్పుకొచ్చారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధే లక్ష్యమని వ్యాఖ్యానించారు. సంక్షేమం - అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నామని వివరిం చారు. రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## గత రెండేళ్లుగా

# సెలవు తీసుకోలే...

హైదరాబాద్, డిసెంబర్ 04 (నమస్తే హైదరాబాద్) :ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడిన తర్వాత అదిలాబాద్ వేదికగా ప్రకటన చేస్తున్నానని, సంవత్సరం తిరిగేలోగా ఆదిలాబాద్‌లో విమానాశ్రయ పనులను ప్రారంభిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలో రూ.260 కోట్లతో అభివద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, తాను రెండేళ్లలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోలేదని అన్నారు.విపక్ష నేతలను కలుపుకుని తాము ముందుకు పోతున్నామని ఆయన అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలని, ఆ తర్వాత ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి విపక్ష ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. కానీ ఇప్పుడు తాము ప్రతిపక్షాలతో కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించానని, దేశంలోని ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానిస్తున్నా మని వెల్లడించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వా లు సహకరించుకుని ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. తాను కాంగ్రెస్ ముఖ్యమంత్రిని కావొచ్చు.. కానీ కేంద్రం సహకారంతో ముందుకు సాగాలని, అందుకే మోదీతో మాట్లాడిన తర్వాత విమానాశ్రయంపై ప్రకటన చేస్తున్నానని రేవంత్ రెడ్డి అన్నారు.ఎర్రబస్సు కష్టమను న్న ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు తీసుకు వచ్చి, పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యతను తీసుకుంటామని హామీ ఇచ్చారు. అత్యంత వెనుకబడిన ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు. రాబోయే రెండు నెలల్లో అభివృద్ధి ప్రణాళికతో మళ్లీ వస్తానని, అధికారులతో సమీక్ష నిర్వహించి, ఆదిలాబా ద్‌ను ఆదర్శ జిల్లాగా చేస్తానని అన్నారు. కన్నతల్లితో సమానమైన సోనియా గాంధీ ఆశీర్వాదం తీసుకుని తాను ఇక్కడకు వచ్చాన ని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రాంతంలో సున్నపు గనులు ఉన్నాయని, కాబట్టి ఇక్కడకు పరిశ్రమను తీసుకువచ్చి వ్యాపార కేంద్రంగా తయారు చేస్తామని హామీ ఇచ్చారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తామని అన్నారు. విద్య, నీటి పారుదల విషయంలో ఆదిలాబాద్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ఇక్కడ విశ్వవిద్యాలయం ఏర్పాటు కు సిద్ధమని, కానీ ఎక్కడ నిర్మించాలో జిల్లా ప్రజాప్రతినిధులు కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు. ఆదిలాబాద్‌కు విశ్వవి ద్యాలయం ఇచ్చే బాధ్యత నాదే, కానీ ఎక్కడ కావాలో మీరే నిర్ణయించుకోండని అన్నారు. తన ఆలోచన మేరకు ఇంద్రవెల్లి బాగుంటుందని, అయితే ఇది తన సూచన మాత్రమేనని, నిర్ణయం కాదని స్పష్టం చేశారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉన్నారు కాబట్టే మన వద్ద రెండేళ్లుగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, పంటలు సమృద్ధిగా పండుతున్నాయని అన్నారు.

## శ్రీకాంతాచారి పేరు ఒక్క పథకానికైనా పెట్టారా...



హైదరాబాద్, డిసెంబర్ 04 (నమస్తే హైదరాబాద్) : ఒక్క ప్రాజెక్టుకైనా అమరుడైన శ్రీకాంతాచారిపేరు పెట్టారా? అని కాంగ్రెస్ నేతలను తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత నిలదీశారు. అమరు లను గౌరవిస్తామని అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ .. రాజీవ్‌గాంధీ, ఇందిరాగాం ధీ, మన్మోహన్ సింగ్‌పేర్లనే ప్రాజెక్టులకు పెట్టింద న్నారు. శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా బుధవారం ఎల్బీనగర్‌లోని మహనీయుల విగ్రహాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కవిత పూలమాల వేసి నివాళులర్పించారు. నిజంగా త్యా గం చేసినటువంటి తెలంగాణ బిడ్డల పేర్లు నిలిచేలా పాటుపడాలని, అందుకు తెలంగాణ జాగృతి పాటుపడుతోం దన్నారు.

## తీన్మార్ మల్లన్న కార్యాలయం వద్ద నిప్పంటించిన యువకుడు

బీసీలకు 42 శాతం కోటాను అమలు చేయకుండా అన్యాయం జరుగుతుందని నిరసనగా ఒక యువకుడు నిప్పంటించుకున్న ఘటన కలకలం రేపింది.

2లో


## ఒకే కారులో మోదీ-పుతిన్..



రెండు రోజుల పర్యటన కోసం భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఘనస్వాగతం లభించింది. పాలెం ఎయిర్ పోర్టులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రోటోకాల్ పక్కనబెట్టి పుతిన్‌కు స్వాగతం పలికారు. పుతిన్ పర్యటనను ప్రపంచ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. పుతిన్ విమానం ఢిల్లీలో ల్యాండ్ కావడానికి ముందు ప్రముఖ ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్ రాడార్ 24 ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యధికంగా ట్రాక్ చేయబడిన విమానంగా పుతిన్ ప్రయాణించిన విమానం నమోదైంది. ఈ పర్యటనపై ప్రపంచ దేశాలు ఎంత దృష్టి సారించాయో అనడానికి ఇదే నిదర్శనం.

ఈ క్రమంలో ఒక ఆసక్తికర దృశ్యం కనిపించింది. ఢిల్లీ విమానాశ్రయం నుంచి బయలుదేరేటప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ, పుతిన్ ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. ఇద్దరు ప్రపంచ నాయకులు ఇలా కలిసి ప్రయాణించడం అనేది భారత్-రష్యా స్నేహబంధం ఎంత బలంగా ఉందో చెప్పకనే చెబుతోంది. ఇద్దరు నాయకులు ఒకే వాహనంలో ప్రయాణించడం ఇదే మొదటిసారి కాదు. ఇది ఇద్దరు నాయకుల మధ్య వ్యక్తిగత బంధాన్ని, దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాన్ని సూచిస్తుంది. సెప్టెంబర్‌లో చైనాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశం సందర్భంగా కూడా మోదీ, పుతిన్ ఒకే వాహనంలో ప్రయాణించారు. ఆ సమయంలో అమెరికా భారత్‌పై భారీగా టారిఫ్స్ విధించింది. అటువంటి తరుణంలో మోదీ-పుతిన్ ఒకే కారులో వెళ్లడం.. ప్రపంచ దేశాలకు సరికొత్త సంకేతాన్ని పంపించినట్లు అయ్యింది. చైనాలో పుతిన్ కారు ముందు వెళ్లగా దానిని మోదీ కారు అనుసరించింది. కానీ ఇప్పుడు మాత్రం ఇద్దరు నాయకులు ప్రయాణించిన టయోటా ఫార్చ్యూనర్ కారు ముందు వెళ్లగా.. దానిని పుతిన్ కారు అనుసరించడం గమనార్హం.

## కోతుల కాటంతో రైతుల ఆకలి..



డిసెంబర్ 04 (నమస్తే హైదరాబాద్) :లోక్‌సభలో తాజాగా జరిగిన చర్చల్లో పార్లమెంటరీ మెంబర్ విశ్వేశ్వర్ రెడ్డి కోతుల సమస్యపై తీవ్రంగా మాట్లాడారు. తెలంగాణలోని రైతులు ఈ కోతుల వల్ల తీవ్ర నష్టాలు అనుభవిస్తు న్నారని, ఇది వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను కుంగదీస్తోందని ఆయన హైలైట్ చేశారు. ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం త్వరిత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల జీవనాధారానికి ఇది ప్రధాన ముప్పుగా మారిందని, దీని పరిణామాలు దీర్ఘకాలికమైనవిగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.


కోతులు రైతుల పంటలను ధ్వంసం చేస్తూ, వారి ఆదాయాన్ని పూర్తిగా దెబ్బతీస్తు న్నాయని విశ్వేశ్వర్ రెడ్డి తన ప్రసంగంలో వివరించారు. ప్రతి సీజన్‌లో లక్షలాది రూపాయల నష్టాలు జరుగుతున్నాయని, ఇది చిన్న రైతులను రుణాల దిగ్భ్రాంతికి నడిపిస్తోందని ఆయన తెలిపారు. ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి, వ్యవసాయ ఉత్పాదకతను తగ్గిస్తోందని, ప్రభుత్వ సహాయాలు సరిగ్గా అందకపోవడం మరింత సమస్యను తీవ్రతరం చేస్తోందని విమర్శించారు. రైతులు ఈ కారణంగా పంటలను మార్చుకోవాల్సి వస్తోందని, ఇది వారి సాంప్రదాయ వృత్తిని కూడా ప్రభావితం చేస్తోందని ఆయన అంచనా వేశారు.

కేంద్ర శాఖలు ఈ సమస్యను తమ పరిధిలోకి తీసుకోకుండా తప్పించుకుం టున్నాయని ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. చాలా మంది దీన్ని చిన్న విషయంగా చూసి నవ్వుతు న్నారని, కానీ ఇది దేశవ్యా ప్తంగా ఉన్న పెద్ద సవాలుగా మారిందని ఆయన చెప్పారు. అన్ని రాష్ట్రాల్లో రైతులు

2లో

## బీజేపీ ఆక్రోశం..

### కాంగ్రెస్ 'ప్రజా పాలన'ను 'వంచన దినం'గా మలుపు!



ఆదిలాబాద్, డిసెంబర్ 04 (నమస్తే హైదరాబాద్) :తెలంగాణలో కాంగ్రెస్ పాలన మొదలై రెండేళ్లు పూర్తి కావడానికి మరో ముగ్గురోజులు మాత్రమే ఉన్న సమయంలో, రాష్ట్ర బీజేపీ నేతలు తీవ్ర ఆక్షేపాలు లేవనెత్తారు. డిసెంబర్ 7న ప్రభుత్వం నిర్వహించాలనుకునే ప్రజా పాలన ఉత్సవాలను పూర్తిగా బహిష్కరిస్తామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఈ. రామ్‌చందర్ రావు స్పష్టం చేశారు. ఈ ఉత్సవాలు ప్రజలకు మరింత మోసం చేసే ప్రయత్నమేనని, రెండేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం వల్ల ప్రజలు నిరాశలో మునిగారని విమర్శించారు. బీజేపీ నేతలు ఈ సందర్భాన్ని ప్రజల ముందు ప్రభుత్వ వైఫల్యాలను బహిర్గతం చేసే అవకాశంగా చూస్తున్నారు. రామ్‌చందర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్

2లో

## రేవంత్ రెడ్డి భారీ భూకుంభకోణం..

హైదరాబాద్, డిసెంబర్ 04 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుతం తక్కువ ధరకు విక్రయించిన భూములను వెనక్కి తీసుకుంటామని, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై ఆయన

2లో



## బీజేపీ ఆక్రోశం.. కాంగ్రెస్ 'ప్రజా పాలన'ను 'వంచన దినం'గా మలుపు!

ప్రభుత్వం ప్రజలతో చేసిన మోసాలు ఎంతో భారీగానే ఉన్నాయని, అందుకే ప్రజా పాలన ఉత్సవాలు అనేది ఒక నాటకీయ ప్రదర్శన మాత్రమేనని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో ఆర్థిక స్థిరత్వం లేకపోవడం, ఉపాధి అవకాశాలు తగ్గడం, వ్యవసాయికుల సమస్యలు పరిష్కారం కాకపోవడం వంటి అంశాలు ప్రభుత్వం దృష్టిలో ఉండకపోవడాన్ని ఆయన ఎత్తి చూపారు. ఈ రెండేళ్లలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు మర్చిపోకూడదని, బీజేపీ ప్రతి ఒక్కరి ముందు ఈ వాస్తవాలను ప్రకటించాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రజలతో చర్చలు నిర్వహించాలని సూచించారు.

డిసెంబర్ 7నే ప్రజా వంచన దినంగా ప్రకటించి, రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని రామ్‌చందర్ రావు ప్రకటించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం చేసిన తప్పులను ప్రజల ముందు బహిర్గతం చేసి, వారిని మేల్కొల్పాలనే లక్ష్యంతో బీజేపీ ముందుంచుకుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సమన్వయంగా నిరసనలు జరపనున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. ఈ నిరసనలు ప్రజలలో అవగాహన పెంచి, ప్రభుత్వంపై ఒత్తిడి తీర్చిదిద్దాలని బీజేపీ భావిస్తోంది.

హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పూర్తి ఛార్జ్‌షీట్ విడుదల చేస్తామని రామ్‌చందర్ రావు పేర్కొన్నారు. ఈ ధర్నాలో ప్రజల సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు వివరంగా చేర్చిన రిపోర్ట్‌ను ప్రస్తావించి, రాజకీయ పరిస్థితుల్లో మలుపు తీసుకురావాలనే ప్రయత్నం జరుగుతుంది. బీజేపీ కార్యకర్తలు, స్థానిక నేతలు పాల్గొనే ఈ కార్యక్రమం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చనీయాంశంగా మారనుంది. ఈ ఛార్జ్‌షీట్ ద్వారా ప్రభుత్వం ఎదుర్కొనే ఒత్తిడి మరింత పెరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## కోతుల కాటంతో రైతుల ఆకలి..

ఈ సమస్యతో బాధపడుతున్నారని, ఇది గ్రామీణ ఎన్నికల్లో కూడా ముఖ్య అజెండాగా మారిందని తెలిపారు. సర్పంచి ఎన్నికల్లో ఈ సమస్యను పరిష్కరించినవారిని గెలిపించాలని గ్రామస్థులు నిర్ణయించుకున్నారని, ఇది రాజకీయాల్లో కూడా మార్పును తీసుకొస్తోందని ఆయన సూచించారు.

ఈ సమస్యకు త్వరిత పరిష్కారం చెప్పాలంటూ విశ్వేశ్వర్ రెడ్డి కేంద్రానికి కోరారు. కోతులు ఏ శాఖ కిందికి వస్తాయో స్పష్టంగా వెల్లడించాలని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు సరైన సహాయం అందించడం, కోతుల నియంత్రణ కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించడమే రైతుల భవిష్యత్తును రక్షించగలదని, ప్రభుత్వం ఈ అవకాశాన్ని వృథా చేయకూడదని ఆయన ముగింపుగా చెప్పారు.

## తీన్మార్ మల్లన్న కార్యాలయం వద్ద నిప్పంటించిన యువకుడు

గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయం ముందు ఈ ఘటన జరిగింది. ఈ రోజు సాయంత్రం సాయి అనే యువకుడు మల్లన్న కార్యాలయానికి వచ్చి, తెలంగాణలో బీసీలకు అన్ని ప్రధాన పార్టీలు అన్యాయంగా ప్రవర్తిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. %వంజూవఎఖుశ్రీశ్రీఎ% కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకపోవడం వల్ల మోసం జరుగుతున్నదని, దీనిపై పోరాటం చేయాలని మల్లన్నతో కలసేందుకు వచ్చానని చెప్పాడు. అయితే, మల్లన్న ఆఫీసులో లేరని, రేపు ఉదయం రావాలని సూచించి ఆయనను పంపించారు. ఆఫీసు నుండి బయటకు వచ్చిన సాయి, %ను% న్యూస్ కార్యాలయం వద్ద పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ విషయం గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ ఇంజన్ మరియు పోలీసులను సంప్రదించి, మంటలను ఆర్పించి యువకుడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం విషమంగా ఉంది. వీటికి స్పందిస్తూ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా గాంధీ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న సాయిని పరామర్శించనున్నారు.

## రేవంత్ రెడ్డి భారీ భూకుంభకోణం..

నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల పారిశ్రామిక పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, అనుముల రేవంత్ రెడ్డి కాదని, ఆయన అవినీతి అనకొండ అని విమర్శించారు. కోట్లాది రూపాయల భూకుంభకోణంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల కోసం, పరిశ్రమల కోసం కేటాయించాల్సిన భూములను రేవంత్ రెడ్డి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను అమ్మి లక్షల కోట్ల రూపాయలు దోచుకుని ఆ సొమ్మును ఢిల్లీకి తరలించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఢిల్లీకి నిధులు తరలించే ప్రయత్నాలను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. గజం ధర రూ. లక్షన్నర పలుకుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 4,000కే అప్పగిస్తోందని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఒకచోట, హిల్ట్ పాలసీ పేరుతో మరొకచోట రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో పేదల గుడిసెలు కూల్చివేస్తున్నారని, కానీ పెద్దవాళ్లకు మాత్రం భూములు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు.

## విలిన ప్రక్రియలో భాగంగా రికార్డుల అప్పగింత



**ఘట్కేసర్ డిసెంబర్ 4 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎల్బీనగర్ జోన్లు విలీనమైనందున, ఘట్కేసర్ మున్సిపల్ అన్ని రికార్డులను కమిషనర్ పి రాజేష్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజుకి అధికారికంగా అప్ప చెప్పడం జరిగింది.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన చింత చంద్రయ్య



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) :**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి సూచనల మేరకు దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చింత చంద్రయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో డప్పు చప్పులతో కోలాట బృందంతో ఆటపాటలతో ప్రధాన చౌరస్తాలో టపాసులు కాల్చి దేవరుప్పుల గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు వేసిన చింత చంద్రయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాల ప్రవేశపెట్టారని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , ఝాన్సీ ఝాన్సీ రెడ్డి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. కామారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నన్ను ప్రకటించినందుకు ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కామరెడ్డి గూడెం గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, మండల సీనియర్ నాయకులు వాడపల్లి రవి, సురంజన్ రెడ్డి, మండల ఎన్ ఐ సి యు అధ్యక్షుడు కొంగరి ఉమేష్, సత్తయ్య, రసూల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ శివ శంకర మహా మై దేవాలయంలో ఘనంగా సుదర్శన హోమం, అమ్మవారికి విశేష పూజలు, తీర్థ ప్రసాద వితరణ



**ఉప్పల్, డిసెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం లో మార్గశిర మాస పౌర్ణమి సందర్భంగా సుదర్శన హోమం, అమ్మవారి విశేష పూజలు,తీర్థ ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పాజి బలవంత చారి,రాజగోపాల చారి, శ్రీనివాస్,మధు, పవన్,చోల్లేటి పురుషోత్తం, శ్రీనివాస్,శ్రీధర చారి గోపి,పాలకూర్న రమేష్,శ్రీనివాస్ శర్మ, బజార్ జగనాథ్ గౌడ్, శామీర్ పేట హనుమంత్ రెడ్డి,మామిళ్ల బాలరాజ్,పాపయ్య గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,పడకంటి నర్సింహా చారి,మహేష్,జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,,రాజు,సందీప్,మహేష్ కుమార్,భవాని శంకర్,లక్ష్మణ్,సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

## జలమండలి మీటర్ లీడర్స్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ని ఐఎఫ్ ఎం ఐ ఎస్ పోర్టల్ లో చేర్చాలి

*– తెలంగాణ జేఏసీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ప్రతినిధుల విజ్ఞప్తి*



**హైదరాబాద్, డిసెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్):** ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పేరిట వేలకోట్ల అవినీతి జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ పోర్టల్ లో జలమండలి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను చేర్చాలని కోరుతూ తెలంగాణ జేఏసీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ప్రతినిధులు గురువారం ప్రజాదర్బార్ లో ఫిర్యాదు చేశారు. జలమండలిలో పని చేస్తున్న మీటర్ రీడర్స్ ని కూడా చేర్చాలని నవంబర్ 6 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ పక్షాన విన్నపించడం జరిగిందని, స్పందన రాకపోవడం తో ప్రజల కోసం ఏర్పడిన ప్రజా దర్బార్ లో చిన్నా రెడ్డి కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మీటర్ రీడర్ల గురించి కాలయాపన చేస్తున్నారని ప్రో కోదండరాం సార్ గత నెల నవంబర్ 21వ తేదీన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి కి వెంటనే మీటర్ రీడర్స్ ని ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ పోర్టల్ చేర్చాలని చెప్పారని వెంటనే డేటాను సేకరిస్తున్నామని తెలిపారు. అధికారులు సేకరించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. 3 నెలల నుండి జీతాలు లేవని అడిగితే దానికి సమాధానం సరిగ్గా ఇవ్వడం లేదని గురువారం రెవిన్యూ సీజీఎం కిరణ్ కుమార్ కి సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ స్పైరల్ బైండింగ్ రూపంలో ఇవ్వడం జరిగింది. ఇప్పుడైనా తొందరగా స్పందించి మా మీటర్ రీడర్స్ ని వెంటనే ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని కోరారు.

## రామ్ మోహన్ ఉదయ శ్రీ కి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన లైన్స్ క్లబ్ సభ్యులు



**ఘాట్ కేసర్ డిసెంబర్ 4 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ నగర్ లో ఘట్కేసర్ లయన్స్ క్లబ్ మెంబర్ కేశవపట్నం రామ్మోహన్( అడ్వకేట్), ఉదయ్ శ్రీ (స్కూల్ అసిస్టెంట్) కి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఘట్కేసర్ లయన్స్ క్లబ్ సభ్యులు. ఇరువురిని సన్మానించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ ఉపాధ్యక్షులు రేసు లక్ష్మారెడ్డి, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ బచ్చు నగేష్ గుప్త, ప్లాన్స్ క్లబ్ సభ్యులు జంగయ్య, రాజు, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన దుర్గరాజు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం కామరెడ్డి గూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ బిజెపి అభ్యర్థి పడమటింటి దుర్గ రాజ్ డప్పు చప్పులతో కోలాట బృందంతో భారీ ఎత్తున బిజెపి పార్టీ శ్రేణులు కార్యకర్తలుతో ర్యాలి తీసి గురువారం దేవరుప్పుల గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి పడమటింటి దుర్గారాజ్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. వారితో పాటు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు సాద రమేష్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు చింత సృజన్ కుమార్ ,బిల్లా వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తీగల దయాకర్ గౌడ్



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం ధర్మపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దౌపాటి వెంకన్న, పిట్టల రాములు,పిట్టల యాకమ్మ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ధర్మపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నబోయిన దేవరాజ్ ,మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారికి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తీగల దయాకర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండి పెళ్లి యాకన్న, అనంతజు కృష్ణమూర్తి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఐ బొమ్మ రవి పిటిషన్లపై ముగిసిన వాదనలు..

ఐ–బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి కస్టడీ పిటిషన్లపై నాంపల్లి కోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇప్పటికే ఒక కేసులో 8 రోజుల పాటు విచారణ జరిగింది. తండేల్, కుబేర సినిమాల పైరసీ కేసుల్లో మరింత సమాచారం సేకరించడానికి పోలీసులు కస్టడీ కోరుతున్నారు. ఒకే రకమైన కేసులో మళ్లీ కస్టడీ కోరడం, బెయిల్ రాకుండా పోలీసులు ప్రయత్నిస్తున్నారని రవి తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రేపటికి వాయిదా వేసింది.



# హరిహర క్షేత్రం శ్రీ చిలుకేశ్వర ఆంజనేయస్వామి గాయత్రి మాత దేవాలయ పునర్నిర్మాణ కరపత్రం, ఆలయ నమూనా స్టిక్కర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన రిటైర్డ్ సహాయ కమిషనర్ కృష్ణ ప్రసాద్, ఆలయ కమిటీ కమిటీ ప్రతినిధులు





**ఉప్పల్, డిసెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్):** హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి గాయత్రి మాత దేవాలయం పునర్ నిర్మాణము కరపత్రం ఆలయ నమునా స్టికర్ ను గ్రేటర్ జిహెచ్ఎంసి సహాయ కమిషనర్ రిటైర్డ్ కృష్ణ ప్రసాద్ గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి గురువారం ఆవిష్కరించారు.కళ్యాణ్ పురి వాస్తవ్యులైన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ చిల్కానగర్ లో చాలా విశాలమైన అతి పెద్ద శివాలయం, ఐదు ఉపఆలయములను హరిహర క్షేత్రం శివాలయం కమీటీ సభ్యులు పున్నరునిర్మాణం చేస్తున్నారని ఆలయకమిటీ సభ్యులకు చిల్కానగర్ గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు. అందరూ ఈ దైవకార్యంలో దాతలు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున విరాళాలు అందించి ఆ దేవదేవుడు పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని కోరారు. తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ లు మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు త్వరలో రాతి కట్టడంతో ప్రారంభం కానున్నాయని ఇప్పటికే రాతి చెక్కడం రాతి కట్టింగ్ పనులు ప్రారంభం అయ్యాయిని తెలిపారు. చిల్కానగర్ పుర ప్రముఖులు, భక్తులు అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దైవకార్యంలో పాలుపంచుకోవాలని తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆలయ పున్నరునిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ కోశాధికారి అమృత్ రావు, ఉపాకోశాధికారి ఆడెపు అంజయ్య, ఉపాధ్యక్షులు రామచర్ల బాలరామ్, మాస శేఖర్, కార్యదర్శులు కొంగర రామచందర్, కావాలి నర్సింహ్మా, వైద్యుల వీరారెడ్డి, గూడ శ్రీశైలం, గుర్రాల మల్లేష్, ఆలయకమిటీ సభ్యులు సుబ్బారావు స్వామి, పైడిపాల గౌరయ్య, దండు అంజయ్య, వాసు స్వామి, మల్లేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.


# జలమండలి మేనేజర్ తో నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ సమీక్ష సమావేశం



**ఉప్పల్, డిసెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్లోని భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సరఫరా కు సంబంధించి జలమండలి మేనేజర్ సిరాజ్ తో గురువారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ లో ఇప్పటివరకు భూగర్భ డ్రైనేజీ సమస్యలు అన్నీ కూడా పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. మరికొన్ని పనులు టెండర్ దశలో ఉన్నాయని, టెండర్ దశలో ఉన్న వాటిని వీలైనంత త్వరగా టెండర్ పూర్తిచేసి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు.అలాగే మరో 40 లక్షల రూపాయల కొత్త ప్రతిపాదనలను తయారు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు సాయి జన్ శేఖర్, సీవరేజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి






**ఉప్పల్, డిసెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్%ు% వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా గురువారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యే శివసేనారెడ్డి భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో వెలసిల్లాలని ఆకాంక్షించారు. అధిష్టాన వర్గం ఆశీస్సులతో పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయకుమార్ , డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా), డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న , డివిజన్ కాంగ్రెస్ నాయకులు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శివసేనారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్, డిసెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సచిన్, శివ, నాగేష్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయల తో నిర్మిస్తున్న అజ్మత్ నగర్ ఇరిగేషన్ నాలాపై కల్వర్టు పనులను పర్యవేక్షించినలి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

*- 3 నెలల్లో గా ఇరిగేషన్ నాలా పై కల్వర్టు పనులను పూర్తి చేస్తాం : కార్పొరేటర్ బన్నాల*







**ఉప్పల్ డిసెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని అజ్మత్ నగర్ కాలనీలో సుమారు ఒక కోటి రూపాయలతో నిర్మిస్తున్న ఇరిగేషన్ నాలాపై కల్వర్టు పనులను గురువారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.అజ్మత్ నగర్ నుండి నార్త్ కళ్యాణపురి, మల్లికార్జున్ నగర్ మీదుగా చిల్కానగర్ కి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో అధికారులకి పనులు జరిగే సమయాన తప్పనిసరిగా పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని, కచ్చితంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ప్రజలకు చూపించే బాధ్యత తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కల్వర్టు పనులు పూర్తయ్యేంతవరకు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని, ప్రజల సహకారంతోనే పనులు త్వరత గతిన పూర్తి అయ్యే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఏ.ఈ. రాధిక,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్రెడ్డి కోకొండ జగన్ శ్యామ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అతిశేష రాథోడ్, సభ్యులు ప్రొఫెసర్ లాలయ్య,సునీల్,గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటన్‌లో డాక్టర్‌నంటూ నమ్మించి హైదరాబాద్ మహిళకు టోకరా

**పెళ్లి పేరుతో హైదరాబాద్ మహిళను మోసం చేసిన కేటుగాడు**
**రూ. 3.38 లక్షలు వసూలు**
**వాట్సాప్, వీడియో కాల్స్‌తో నమ్మకం కలిగించి మోసం**
**నకిలీ వీసా, పెళ్లి పత్రాలు సృష్టించి డబ్బు డిమాండ్**
**బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు**

పెళ్లి చేసుకుంటానని ఆన్‌లైన్‌లో నమ్మించి ఓ మహిళ నుంచి రూ. 3.38 లక్షలు కాజేసిన ఘటన హైదరాబాద్‌లో వెలుగుచూసింది. బ్రిటన్‌లో డాక్టర్‌గా పనిచేస్తున్నానంటూ పరిచయమైన ఓ వ్యక్తి, వాట్సాప్ చాటింగ్‌లు, వీడియో కాల్స్‌తో నమ్మకం కలిగించి ఈ మోసానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల కథనం ప్రకారం, హిరాద్ అహ్మద్ అనే పేరుతో ఓ వ్యక్తి బాధితురాలిని సంప్రదించాడు. తాను బ్రిటన్‌లో వైద్యుడినని, త్వరలో పెళ్లి చేసుకోవాలనుకుంటున్నానని నమ్మబలికాడు. రోజూ వాట్సాప్‌లో మాట్లాడుతూ, వీడియో కాల్స్ చేస్తూ ఆమెకు దగ్గరయ్యాడు. ఈ క్రమంలో ఆమెను పూర్తిగా నమ్మించిన నిందితుడు, రెండు కొత్త బ్యాంకు ఖాతాలు తెరిచి, కొత్త సిమ్ కార్డులు తీసుకోవాలని సూచించాడు.ఆ తర్వాత, నకిలీ వీసా, పెళ్లి పత్రాలను పంపి, వివిధ అవసరాల పేరుతో డబ్బు డిమాండ్ చేయడం మొదలుపెట్టాడు. ప్రాసెసింగ్ ఫీజులు, వీసా ఆలస్యానికి పెనాల్టీలు, లగేజీ సమస్యలు, హోటల్ ఖర్చులు వంటి కట్టుకథలు చెప్పి విడతలవారీగా మొత్తం రూ. 3,38,200 తన ఖాతాకు బదిలీ చేయించుకున్నాడు. అంతటితో ఆగకుండా, ఆమె బ్యాంకు పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులను ఢిల్లీలోని యూకే ఎంబసీ ఆఫీసుకు పంపాలని కోరాడు.కొంతకాలానికి నిందితుడు స్పందించడం మానేయడంతో అనుమానం వచ్చిన మహిళ, తాను మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇలాంటి ఆన్‌లైన్ పెళ్లి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.



# అమరావతిని క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు



**నమస్తే హైదరాబాద్ :** రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఒక 'క్రియేటివ్ సిటీ'గా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధానిలో నిర్మించే ప్రతి భవనం ప్రత్యేకంగా, విలక్షణంగా ఉండాలని, పచ్చదనంతో కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు కీలక ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదముద్ర వేసింది. రాజధాని భవనాల డిజైన్ల కోసం గతంలోనే విస్తృతమైన అధ్యయనం చేశామని సీఎం గుర్తుచేశారు.అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో గవర్నర్ నివాస సముదాయమైన 'లోక్ భవన్' నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలిపింది. ఈ భవనాన్ని రూ.169 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. అదేవిధంగా, రూ.165 కోట్ల అంచనా వ్యయంతో ఏపీ జ్యుడీషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. వీటితో పాటు 2024-25 వార్షిక గణాంకాల నివేదికలను కూడా అథారిటీ ఆమోదించింది. రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నాబార్డు నుంచి రూ.7,380 కోట్ల భారీ రుణాన్ని స్వీకరించేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలోని సీఆర్డీఏ అథారిటీ అంగీకారం తెలిపింది. ఈ-3 సీడ్ యాక్సెస్ రహదారిని జాతీయ రహదారి-16తో అనుసంధానించే పనుల కోసం రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అనుమతి ఇచ్చింది.తెలుగువారి ఆత్మగౌరవాన్ని, వైభవాన్ని చాటిచెప్పేలా నీరుకొండ వద్ద దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇది కేవలం ఒక విగ్రహంగా కాకుండా, తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల జీవిత విశేషాలు, రాష్ట్ర వనరులను ప్రతిబింబించే ఒక చారిత్రక కట్టడంగా నిలవాలన్నారు. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఉత్తమ ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఇది తెలుగు ప్రజలందరి ప్రాజెక్టుగా, వారి భాగస్వామ్యంతోనే నిర్మాణం చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.ప్రస్తుతం రాజధాని పరిధిలో 85 పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. ప్రభుత్వ భవనాలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఉద్యోగుల నివాస సముదాయాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్దేశించిన గడువు కంటే ముందే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సీఆర్డీఏ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుందరీకరణ పనులు కూడా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి కూటమి నాయకుల ఐక్యతే మూలం అని ఉద్ఘాటన

**నమస్తే హైదరాబాద్ :** కూటమిలోని మూడు పార్టీల నాయకుల ఐక్యతే రాష్ట్ర ప్రగతికి మూలమని, ఇదే స్ఫూర్తి మరో 15 ఏళ్ల పాటు కొనసాగితేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నాయకుల మధ్య చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్‌లు ఉంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వర్షించని మేఘం, శ్రమించని మేధావి ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే. అలాగే, కూటమి ప్రభుత్వానికి ఇంతటి ప్రజాబలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తేలేకపోతే మన పదవులన్నీ నిష్ప్రయోజనమే అని అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పుల కోసమే రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు ప్రారంభించామని వివరించారు. ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామని గుర్తుచేశారు.ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా నాకు పదోన్నతి విలువ తెలుసు. అందుకే ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, కేవలం అర్హత ఆధారంగానే ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చాం" అని ఆయన స్పష్టం చేశారు.కూటమిలోని మూడు పార్టీలకు విభిన్న భావజాలాలు ఉన్నప్పటికీ రాష్ట్రం బాగుండాలి- అరాచకాలు ఉండకూడదు అనే ఉమ్మడి లక్ష్యంతో అందరం ఒక గొడుగు కిందకు చేరామని పవన్ అన్నారు.మన మధ్య చిన్న చిన్న మనస్పర్థలు, కమ్యూనికేషన్ గ్యాప్‌లు సహజం. కూర్చుని మాట్లాడుకుంటే అన్నీ పరిష్కారమవుతాయి. చిన్నగా మొదలైన మన కూటమి, ఈరోజు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో బలమైన శక్తిగా నిలిచింది. మన ఐక్యత వల్లే నామినేటెడ్ పదవులు ఇవ్వగలుగుతున్నాం. ఇదే ఐక్యతతో మరో 15 ఏళ్లు శ్రమిస్తే రాష్ట్రానికి సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది అని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వ పాలనను ప్రస్తావిస్తూ శేషాచలం అడవులను అడ్డగోలుగా దోచేశారు. ఇప్పటివరకు దొరికింది కేవలం 10 శాతం సంపదే. దాని విలువే వేల కోట్లు ఉంటే, ఇక దొరకని సంపద విలువ ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చు.



ఇలాంటి అవినీతిని అరికట్టి, బలహీనుల గొంతుకగా మనం నిలవాలి" అని పిలుపునిచ్చారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునే ఒక నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వబోమని గత పాలకులు బెదిరించారని, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలను భయపెట్టి ఏకగ్రీవాలు చేయాలని చూశారని విమర్శించారు. అలాంటి పరిస్థితుల్లోనూ జనసేన కార్యకర్తలు ప్రాణాలకు తెగించి నిలబడ్డారని అభినందించారు.సమాజంలో కోల్పోయిన ధైర్యాన్ని నింపడమే జనసేన లక్ష్యం. కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని గౌరవిస్తాం. గ్రామ స్థాయి నుంచి లోక్‌సభ నియోజకవర్గం వరకు ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తాం" అని హామీ ఇచ్చారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'స్వచ్ఛరథాల'ను పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడి పంచాయతీల నుంచి తెప్పించిన ఈ వాహనాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, అరణి శ్రీనివాసులు, కె. మురళీమోహన్, అరవ శ్రీధర్, ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ-హైదరాబాద్ బోయింగ్ వైడ్-బాడీ విమానాలు



**నమస్తే హైదరాబాద్ :** వన్‌టౌన్, డిసెంబరు 4 విజయవాడ విమానాశ్రయం నుంచి విజయవాడ-హైదరాబాద్ మధ్య వైడ్‌బాడీ విమానాలు అందుబాటులోకి తెచ్చేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన కృషి ఫలించింది. ఢిల్లీలోని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన నాయుడు కార్యాలయంలో గురువారం ఇండిగో ఫ్లైట్ స్పెషల్ డైరెక్టర్ ఏకే సింగ్‌తో ఎంపీలు కేశినేని, జీఎం హరీశ్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ- హైదరాబాద్ మధ్య ఏటీఆర్ విమానాల టికెట్ల వల్ల ప్రయాణికులపై పడే ఆర్థిక భారం, సీట్లు అందుబాటులో ఉండని విషయం, లగేజీ సమస్యలను వివరించారు. ఈ సమస్యలపై ఇండిగో ఫ్లైట్ స్పెషల్ డైరెక్టర్ ఏకే సింగ్ మాట్లాడుతూ వారం, పది రోజుల్లో విజయ వాడ-హైదరాబాద్ మధ్య బోయింగ్ వైడ్-బాడీ విమాన సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ విమానాలు అందుబాటులోకి వస్తే టికెట్ ధర తగ్గటంతో పాటు సీట్లు అధికంగా అందుబాటులోకి వస్తాయని వివరించారు. లగేజీ సమస్య కూడా పరిష్కారం అవుతుందన్నారు. ఎంపీ శివనాథ్ కోరిన విధంగా విజయవాడ నుంచి వారణాసి, అహ్మదాబాద్, పుణె, కొచ్చిన, గోవా విమాన సర్వీసులు నడిపించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఆధ్యాత్మిక ప్రాంతాలైన వారణాసి, కొచ్చిన మధ్య విమాన సర్వీసులు త్వరగా ప్రారంభించాలని కేంద్రమంత్రి రామ్మోహన నాయుడు ప్రత్యేకంగా కోరారు. తమ సమస్యను రెండు రోజుల్లో పరిష్కరించేందుకు కృషిచేసిన కేంద్రమంత్రి కె.రామ్మోహన నాయుడుకు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు.

# ఈ రాత్రి ఆకాశం మెరిసింది: సూపర్ మూన్ నైట్

**నమస్తే హైదరాబాద్ :** వినీల ఆకాశంలో ఎన్నో తారలు ఉన్నా, జాబిల్లి అందానికి ఏమీ సమానం కాదు. చిన్నప్పుడు అమ్మ చెప్పిన చందమామ కథల నుండి మనందరికీ ఆ జాబిలమ్మంటే ప్రత్యేకమైన ఇష్టం ఉంటుంది.ప్రశాంతత మరియు ప్రకాశానికి ప్రతీకగా నిలిచే ఆ చంద్రుడు మనకు ఎంతో ప్రియమైనది. అలాంటి చందమామ మన భూమికి అత్యంత దగ్గరికి వచ్చిందని నమ్మగలరా? నాసా విడుదల చేసిన ఫోటోలు చూస్తే అది నిజమేనని గుర్తించవచ్చు.భూమికి దగ్గరగా వచ్చిన సూపర్ మూన్ మనకు అందాన్ని మాత్రమే అందించడమే కాక, అంతరిక్ష పరిశోధనలకు కూడా ఉపయోగపడుతుంది. ఈ సూపర్ మూన్ తన కాంతితో అందరిని ఆకట్టుకుంది. ప్రజలు దీన్ని ఆసక్తిగా వీక్షించారు, తమ ఫోన్ కెమెరాల్లో బంధించి వాట్సాప్ స్టేటస్, ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలలో షేర్ చేస్తున్నారు.శాస్త్రవేత్తలు భూమికి దగ్గరగా వచ్చిన చంద్రుడిని సూపర్ మూన్ అని పిలుస్తారు. నాసా కూడా సూపర్ మూన్‌కు సంబంధించిన ఫోటోలు షేర్ చేసింది. ఈ ఏడాది ఇప్పటికే రెండు సూపర్ మూన్‌లు వచ్చాయి, ఇవి మూడవది. సూపర్ మూన్‌లకు ప్రత్యేకమైన పేర్లు ఉంటాయి. అక్టోబర్‌లో వచ్చే సూపర్ మూన్‌కి హార్వెస్ట్ మూన్, నవంబర్‌లో బీవర్ మూన్, డిసెంబర్లో కోల్డ్ మూన్ అని పేరు పెట్టారు.సాధారణంగా చంద్రుడు భూమి నుంచి సుమారు 3,84,000 కి.మీ దూరంలో ఉంటుంది. కానీ సూపర్ మూన్ సమయంలో అది 3,57,000 కి.మీ వరకు సమీపంగా వస్తుంది.



నిపుణులు చెబుతున్నారు, ఈసారి కనిపించిన సూపర్ మూన్ ఈ దశాబ్దంలో భూమికి అత్యంత దగ్గరగా వచ్చినది.ఈ సూపర్ మూన్ తన కాంతితో భూమిని మరింత అందంగా చూపించింది. ఆసియా, యూరప్, ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఖండాల్లో అత్యంత స్పష్టంగా కనిపించింది. సూర్యాస్తమయం తర్వాత సాయంత్రం 5.30 గంటలకు హైదరాబాద్, చెన్నైలో అత్యంత అద్భుతంగా వీక్షించవచ్చింది. ఈ కోల్డ సూపర్ మూన్ సాధారణ పౌర్ణమి కంటే 14% పెద్దదిగా, 30% ప్రకాశవంతంగా కనిపించింది. శాస్త్రవేత్తల ప్రకారం, దీన్ని మళ్లీ 2042 వరకు చూడడం సాధ్యం కాదు.నిపుణులు తెలిపారు, ఈ సూపర్ మూన్ ఈ ఏడాది చివరి సూపర్ మూన్. భూమికి దగ్గరగా, పెద్దదిగా, ప్రకాశవంతంగా కనిపించింది. నాసా కూడా దీని ఫోటోలను షేర్ చేసింది. ఇండియా సహా పలు దేశాల ప్రజలు తమ కెమెరాల్లో బంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. మీరు కూడా సూపర్ మూన్ చూశారా? అప్పుడు మీ అనుభవాన్ని కామెంట్స్‌లో షేర్ చేయండి.

# ఏపీలో టీచర్ల ఉద్యోగాల గ్రాండ్ అవకాశం..

# 1,146 పోస్టులు త్వరలో భర్తీ!




**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి పెద్ద చర్య తీసుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికపై మొత్తం 1,146 అకడమిక్ స్థానాలను భర్తీ చేయనున్నారు. ఇది విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించడానికి మరియు ఉద్యోగ ఆకాంక్షలతో ఉన్న అభ్యర్థులకు గొప్ప అవకాశంగా మారనుంది. ఈ చర్య ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యా స్థాయిని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అర్హత కలిగినవారు ఈ అవకాశాన్ని వదులుకోకుండా త్వరగా స్పందించాలి.

ఈ భర్తీ ప్రక్రియలో ప్రధానంగా 892 సబ్జెక్ట్ టీచర్ పోస్టులు మరియు 254 స్కూల్ అసిస్టెంట్ టీచర్ (%బా+ు%) పదవులు ఉన్నాయి. సబ్జెక్ట్ టీచర్లు వివిధ విషయాల్లో నైపుణ్యం కలిగినవారిని ఎంపిక చేస్తారు, ఇది మధ్యస్థ మరియు ఉన్నత తరగతుల విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చనుంది. %బా+ు%లు ప్రాథమిక విద్యా స్థాయిలో పిల్లల అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తారు. ఈ పోస్టులు తాత్కాలికమైనప్పటికీ, భవిష్యత్తులో శాశ్వత ఉద్యోగాలకు మార్గం సుగమం చేస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. అభ్యర్థులు తమ అర్హతలను బట్టి సరైన పోస్టుకు అప్లై చేసుకోవాలి.

అప్లికేషన్ ప్రక్రియ సులభంగా ఉంది మరియు త్వరిత ఎంపికను ఆధారంగా చేసుకుని రూపొందించారు. అర్హత కలిగిన అభ్యర్థులు డిసెంబర్ 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపిక ప్రక్రియ 7వ తేదీ లోపు పూర్తి చేసి, ఫలితాలను ప్రకటిస్తారు. ఎంపికైనవారు డిసెంబర్ 8వ తేదీ నుంచి విధుల్లో చేరాల్సి ఉంటుంది, ఇది విద్యా సంవత్సరం మధ్యలోనే పాఠశాలల్లో మార్పు తీసుకురావడానికి సహాయపడుతుంది. ఈ త్వరిత ప్రక్రియ వల్ల అభ్యర్థులకు తక్కువ సమయంలో ఉద్యోగం దక్కే అవకాశం ఏర్పడుతుంది.

ఈ పోస్టులకు చెల్లింపులు ఆకర్షణీయంగా ఉన్నాయి, ఇది అభ్యర్థులను మరింత ఆకర్షించనుంది. సబ్జెక్ట్ టీచర్లకు నెలకు 12,500 రూపాయలు మరియు %బా+ు%లకు 10,000 రూపాయలు వేతనం చెల్లిస్తారు. ఇది తాత్కాలిక పదవులకు సరైన మొత్తంగా ఉండటంతో పాటు, విద్యా రంగంలో పనిచేయాలనుకునే యువతకు ప్రోత్సాహకరంగా మారుతుంది. ఈ చర్య ద్వారా ప్రభుత్వం విద్యా లోపాలను పూర్తి చేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుంది. ఆసక్తి ఉన్నవారు ఆఫీషియల్ వెబ్‌సైట్‌లో వెంటనే చర్య తీసుకోవాలి.

# ఢిల్లీలో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటన..



**నమస్తే హైదరాబాద్ :** రెండు రోజుల పర్యటనకు రష్యా అధ్యక్షుడు పుతిన్ ఢిల్లీ చేరుకున్నారు. ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి పాలం ఎయిర్‌పోర్టులో ప్రధాని మోదీ ఘనస్వాగతం పలికారు. ఆప్యాయంగా పుతిన్‌ను ఆలింగనం చేసుకున్నారు. పుతిన్‌కు మోదీ స్వాగతం పలుకుతారని ఊహించలేదని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రెకటించింది. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి చేరుకున్నారు. పుతిన్‌కు ప్రధాని మోదీ ప్రత్యేక విందు ఇచ్చారు.

భారత పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌ను పుతిన్ సందర్శిస్తారు. రాష్ట్రపతి భవన్‌లో పుతిన్‌కు అధికారిక స్వాగత కార్యక్రమం ఉంటుంది. హైదరాబాద్ హౌస్‌లో శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్ పాల్గొంటారు. భారత్-రష్యా మధ్య 25 ఒప్పందాలు జరగనున్నాయి. ప్రధాని మోదీ- రష్యా అధ్యక్షుడు పుతిన్.. ఇండియా-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు.భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురుచూస్తోందని పుతిన్ ఇప్పటికే ప్రకటించారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి ఢిల్లీ వచ్చారు. ఆ తర్వాత భారత్‌కు రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు విధిస్తోంది. ఈ క్రమంలో పుతిన్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.


# ధ్యానం కొనుగోళ్లలో అవినీతికి పాల్పడితే చర్యలు: అనిత



మంత్రి వంగలపూడి అనిత గురువారం విజయనగరం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయ రంగంపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్నా, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు.

## వడ్లమూడి సంధ్య కు పలువురు అభినందనలు..

### ఇంపాక్ట్ సర్టిఫైడ్ స్పీకర్ గా ఎంపికైన వడ్లమూడి సంధ్య..



**నమస్తే హైదరాబాద్ :** :ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ సర్టిఫైడ్ స్పీకర్ గా వడ్లమూడి సంధ్య ను ఎంపిక చేసినట్లు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ జాతీయ అధ్యక్షులు మారుజ రమేష్, రీజినల్ అధ్యక్షులు గూడ రాము తెలిపారు. గురువారం పలువురు గ్రామస్తులు, ఉపాధ్యాయునీలు వడ్లమూడి సంధ్యను అభినందించారు. ఆమె గుంటుపల్లి డాన్ బోస్కో( సీ బీ ఎస్ సీ) స్కూల్ లో తెలుగు టీచర్ గా పని చేస్తున్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస సంస్థ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణలో ఆమె పాల్గొన్నారు. జీవన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, ఆత్మ విశ్వాసం వంటి అంశాలతో పాటు విద్యార్థుల్లో కేరిర్ గైడెన్స్, యువతలో పర్సనాలిటీ మేనేజ్మెంట్ అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణ వల్ల వృత్తిలో అభివృద్ధి చెందడానికి, వ్యక్తిగత సమస్యలను ఏ విధంగా పరిష్కరం చేసుకోవాలో తెలుసుకున్నామని తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనే అవకాశం కల్పించిన ఇంపాక్ట్ ఫౌండేషన్ కు, నిపుణులు కు, ఫౌండర్ వ్యవ స్థాపకులు గంపా నాగేశ్వరావుకు వడ్లమూడి సంధ్య కృతజ్ఞతలు తెలిపారు.




## వికలాంగునకు భరోసా కల్పించిన ఆదిత్య చౌదరి ముదినేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి





**నమస్తే హైదరాబాద్ :** వికలాంగునకు భరోసా కల్పించిన ఆదిత్య చౌదరి ముదినేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి తనయుడు ఆదిత్య చౌదరి గురజ గ్రామ నివాసి ఐన నిరుపేద,కొండ దొర(ఎస్.టి.) కులం తాడిగుడి రంగారావు వ్యవసాయ కూలి పనులు చేస్తూ కుటుంబ పోషణ చేస్తూ జీవిస్తున్న కుటుంబ భారాన్ని మోస్తున్న రంగారావు కి గత కొన్ని సంవత్సరాలుగా విది ద్వారా వంచించబడి పక్షవాతంతో మంచంపై ఉంటూ శరీరంలోని అవయువాలు సహకరించక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి కి తెలిసి ఎన్.డి.ఎ. కార్యాలయంనకు వచ్చి కూటమి నాయకులతొ కలసి పరామర్శించి కైకలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కి తెలియపర్చి భాదితునకి వికలాంగుల పెన్షన్ ఇప్పించవలసినదిగా కోరగా కామినేని శ్రీనివాస్ తక్షణమే అధికారులుతొ సంప్రదించి, ఫింక్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పక్షవాతం తో భాదిత వికలాంగుడిగా మారిన వ్యవసాయ కూలి ఐన రంగారావుకి గత ప్రభుత్వం ద్వారా గాని,అధికారులు ద్వారా గాని, కొండ దొర కులం (ఎస్.టి.) గా కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వలేదని, గవర్నమెంట్ రికార్డులలొ కొండ దొర కులం నకు కులధ్రువీకరణ పత్రం ఇచ్చుటకు వీలు కాదని దాటవేసారని భాదితుని భార్య,గ్రామస్తులు,చల్లగుళ్ల శోభనాద్రి చౌదరికి తెలియపర్చిన విషయం కూడా కామినేనికి తెలియచేయగా కుల ధ్రువీకరణ పత్రాలు కూడా అందరికి తొందరలో అందించేలా కామినేని అధికారులుకి ఆదేశించారు పక్షవాత భాదితుడైన రంగారావు కుటుంబానికి యూవ నాయకులు, చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ఆదేశాలతో గ్రాస్తులతొ కలసి వెళ్లి భాదిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్ధిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ తెలుగు యవత అద్యక్షుడు దావు నాగరాజు,అబ్బినేని వెంకటేశ్వరరావు,గన్నమనేని శివ, వీరిశెట్టి కొండ,ఆడుసుమిల్లి రాము,చేడిగ పవన్,శివనాగరాజు,బత్తుల రవి,ఎలక్కాయుల వెంకటేశ్వరరావు,ఏసుబాబు,శ్రీను,గ్రామస్తులు లు పాల్గొన్నారు తొందరలో ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ అధికారులు ద్వారా న్యాయం చేయించి, ఫింక్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నారని ఆదిత్య చౌదరి మీడియా ద్వారా తెలియచేసారు


## చారిత్రక రాజభవనంలో పుతిన్-మోదీ చర్చలు..

### *హైదరాబాద్‌తో ఈ ప్యాలెస్‌కు ఉన్న లింక్ తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే..*

**నమస్తే హైదరాబాద్ :** రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటనను ప్రపంచం మొత్తం ఆసక్తిగా చూస్తోంది. రెండు రోజుల పాటు ఆయన మన దేశంలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీతో కీలక చర్చలు జరపనున్నారు. ఇక ఈ చర్చలు హైదరాబాద్ హౌస్ వేదికగా జరనున్నాయి. ఈ హౌస్ ప్రత్యేకతలు, దేశాధినేతలు వచ్చినప్పుడు ఇక్కడే చర్చలు ఎందుకు జరపుతారు అనేది తెలుసుకుందాం..

ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్.. ప్రపంచ నేతలు, రాయబారులు సమావేశమయ్యే ఒక కీలక దౌత్య కేంద్రం. కానీ ఈ భవనం వెనుక, ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన హైదరాబాద్ చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ అపారమైన సంపద, అంతులేని ఆకాంక్షల చరిత్ర దాగి ఉంది. బ్రిటిష్ వారు రాజధానిని కలకత్తా నుండి ఢిల్లీకి మార్చినప్పుడు కొత్త రాజధానిలో తమ రాజ్యాలకు ప్రత్యేక సంతకం ఉండాలని రాచరిక పాలకులు కోరుకున్నారు. నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ కేవలం కొంత భూమిని కోరుకోలేదు. ఆయన ఏకంగా ప్రస్తుతం రాష్ట్రపతి భవన్ పక్కనే ఉన్న ప్రిన్సెస్ పార్క్ ప్రాంతంలో స్థలం కావాలని అభ్యర్థించారు. దీనికి అంగీకరించని బ్రిటిష్ ప్రభుత్వం, కింగ్స్ వే (ఇప్పటి రాజ్‌పథ్) చివర, కింగ్ జార్జ్ %ఎ% విగ్రహం చుట్టూ కేవలం ఐదు రాచరిక రాష్ట్రాలకు మాత్రమే భూమిని కేటాయించింది. హైదరాబాద్, బరోడా, పాటియాలా, జైపూర్, బికనీర్ పాలకులు భూమిరని పొందారు.

నిజాం, బరోడా రాజు తమ ప్యాలెస్‌ల నిర్మాణ బాధ్యతను ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ ఎడ్విన్ లుటియెన్స్‌కు అప్పగించారు. హైదరాబాద్ హౌస్‌ను రాష్ట్రపతి భవన్‌లాగా గొప్పగా ఉండేలా నిర్మించాలని లుటియెన్స్‌ను ఆదేశించారు. అయితే అన్ని రాజభవనాల రూపకల్పనను ప్రభుత్వం ఆమోదించాలనే షరతు కారణంగా అది సాధ్యం కాలేదు. 8.2 ఎకరాల స్థలంలో లుటియెన్స్ హైదరాబాద్ హౌస్‌ను ఒక ప్రత్యేకమైన సీతాకోకచిలుక ఆకారంలో నిర్మించారు. దాని రెక్కలు పక్క రోడ్లతో కలిసిపోయేలా కట్టారు. అందుకే న్యూఢిల్లీలోని అన్ని రాజభవనాలలో ఇది అత్యంత గొప్పదిగా నిలిచింది. 1920లలో సుమారు 200,000 పౌండ్ల (ప్రస్తుత విలువ రూ. 170 కోట్లు) అద్భుతమైన ఖర్చుతో దీనిని నిర్మించారు. నిజాం దీని నిర్మాణంలో వైభవం తగ్గకుండా చూసుకున్నారు. ఇందులో 36 గదులు, ఆరు టైల్డ్ బాత్రూములు, ప్రాంగణాలు, తోరణాలు, అద్భుతమైన మెట్ల మార్గాలు, ఫౌంటైన్లు ఉన్నాయి. లుటియెన్స్ వైస్రాయ్ హౌస్ నుండి కేవలం మధ్యలో ఒక గోపురం డిజైన్‌ను మాత్రమే తీసుకున్నారు. ఈ ప్యాలెస్‌లో మహిళల కోసం 12-15 గదులతో కూడిన ఒక అంతపురం కూడా ఉండేది.



స్వాతంత్ర్యం తర్వాత మారిన విధి1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్ రాష్ట్రం 1948లో ఆపరేషన్ పోలో ద్వారా ఇండియన్ యూనియన్‌లో విలీనమైంది. నిజాం అరుదుగా ఉపయోగించిన ఈ హైదరాబాద్ హౌస్ క్రమంగా భారత ప్రభుత్వ ఆస్తిగా మారింది. 1974లో విదేశాంగ మంత్రిత్వ శాఖ దీనిని స్వాధీనం చేసుకుని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్చింది. అశోక్ రోడ్‌లో ఉన్న ఈ భవనం ఆ తర్వాత ప్రధానమంత్రి అతిథి గృహంగా మారింది. బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యు బుష్, గోర్డాన్ బ్రౌన్, వ్లాదిమిర్ పుతిన్ వంటి ప్రపంచ నాయకులకు ఇది ఆతిథ్యం ఇచ్చింది.ఒకప్పుడు ప్రపంచంలోని అత్యంత ధనవంతుడి తాత్కాలిక విడిదిగా ఉన్న హైదరాబాద్ హౌస్, ఇప్పుడు ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన వ్యక్తుల సమావేశాలకు, భారతదేశ దౌత్య సంబంధాలకు ముఖ్య వేదికగా మారింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సైతం తన పర్యటనలో ఈ చారిత్రక భవనాన్ని సందర్శించనున్నారు. ఇక్కడే మోదీ %-% పుతిన్ చర్చలు సాగనున్నాయి.

## కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు



### గ్రామస్థాయి నుంచి పార్లమెంటు స్థాయి వరకు కమిటీలు జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్

**నమస్తే హైదరాబాద్ :** చిత్తూరు, డిసెంబరు 4 కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఇస్తామని అని జనసేన అధ్యక్షుడు,డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరు కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన డీడీవో కార్యాలయాన్ని గురువారం మధ్యాహ్నం ప్రారంభించిన ఆయన అదే ఆవరణలో పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. 'జనసేన బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ, పార్లమెంటు స్థాయి వరకు ఐదుగురు సభ్యులతో కమిటీలను నియమిస్తాం. మరో 15 ఏళ్ల పాటే ఇదే స్ఫూర్తితో కొనసాగాలి. అప్పుడే అభివృద్ధి సుస్థిరమవుతుంది. కూటమి నాయకులతో చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్ ఉంటే కలిసి మాట్లాడుకుని పరిష్కరించుకోండి. వైసీపీ హయాంలో ఈ జిల్లాకే తలమానికమైన శేషాచలం అడవుల్ని అడ్డగోలుగా దోచేశారు. ఇప్పటివరకు దొరికిన సంపద 10 శాతం మాత్రమే. ఇదే రూ.వేల కోట్లలో ఉంటే.. దొరకనిది ఇంకెన్ని రూ.వేల కోట్లు ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. అలాంటి వాళ్లను మనం నిలువరించాలి'అన్నారు. గత నెలలో తిరుపతి, పలమనేరు ప్రాంతాల్లో పర్యటించిన పవన్ తమను పట్టించుకోలేదని జనసేన శ్రేణులు అసంతృప్తి చెందినట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఈసారి జనసేన శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గ్రామాల్లో కూడా బెంజి కార్లు వెళ్తున్నాయంటే మీరు నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో జరిగిన అభివృద్ధే కారణమని పవన్‌ను పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ అభినందించారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా జైలులో పెట్టినప్పుడు.. మీరిచ్చిన సపోర్టు మరువలేనిదని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు.సీఎం అనుభవం, మీ సామర్థ్యంతోనే పీఆర్, ఆర్‌డీ శాఖలు బలోపేతమవుతున్నాయని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందని రైల్వేకోడూరు ఎమ్మెల్యే శ్రీధర్ చెప్పారు. జనసేనకు నియోజకవర్గ, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటుచేశామని, భవిష్యత్తులో మరింత బలోపేతం చేసేలా ప్రణాళికలు రచిస్తున్నామని హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్, జనసేన నేత హరిప్రసాద్ చెప్పారు. కాగా, మధ్యాహ్నం 12 గంటలకు చిత్తూరుకు చేరుకున్న పవన్ కల్యాణ్ 2.10గంటలకు తిరుగుపయనమయ్యారు. చిత్తూరు డీడీవో కార్యాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వర్చువల్ విధానంలో 77 డీడీవోల కార్యాలయాలను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.

## పొగాకుపై అధిక సెంట్రల్ ఎక్సైజ్ సుంకం



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ, డిసెంబరు 4: పొగాకుపై అధిక సెంట్రల్ ఎక్సైజ్ సుంకాన్ని విధించేందుకు అవకాశం కల్పించే బిల్లును గురువారం పార్లమెంటు ఆమోదించింది. ప్రస్తుతం పొగాకుపై విధించిన జీఎస్టీ పరిహార సెస్సు వసూళ్లను నిలిపివేసిన అనంతరం ఎక్సైజ్ సుంకం అమల్లోకి రానుంది. ఈ బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదించగా, గురువారం రాజ్యసభ అంగీకారం తెలిపింది. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ ప్రస్తుతం పొగాకు ఉత్పత్తులను 'డీ మెరిట్' కేటగిరీగా పరిగణించి 40% జీఎస్టీ పరిధిలో ఉంచినట్టు చెప్పారు. ప్రస్తుతం 28% జీఎస్టీతో పాటు పరిహార సెస్సును వసూలు చేస్తున్నట్టు తెలిపారు. సిగరెట్లు, సిగార్లు, హుక్కా, జర్దా, సెంటెండ్ టుబాకో వంటి ఉత్పత్తులకు ఇది వర్తిస్తోందని వివరించారు. సెస్ వసూలును నిలిపివేసిన తరువాత ముడి పొగాకుపై 60-70% ఎక్సయిజ్ డ్యూటీ వసూలు చేసే అవకాశం ఉందని తెలిపారు. పొగాకు సాగును తగ్గించి ఇతర వాణిజ్య పంటలు పండించాలని రైతులను కోరుతున్నట్టు ఆమె తెలిపారు. మరోవైపు.. భారతదేశ వాస్తవమైన ఆర్థిక పరిస్థితిని పతనమవుతున్న రూపాయి విలువ తెలియజేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ గురువారం మరో రూ.28 పైసలు దిగజారి రూ.90.43పైసలకు చేరిన నేపథ్యంలో ప్రధాని మోదీని విమర్శిస్తూ ఖర్గే 'ఎక్స్'లో ఒక పోస్టు పెట్టారు. రూపాయి విలువ పడిపోడానికి కారణం ఏమిటని ఖర్గే ప్రశ్నించారు. కాగా ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు. ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రంగా ఉండటంపై వివిధ ప్రతిపక్ష పార్టీ ల నేతలు పార్లమెంటు భవనంలో గురువారం ఆందోళన నిర్వహించారు. పార్లమెంటు మకర ద్వారం వద్ద ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. కొందరు ఎంపీ లు మాస్కులు ధరించి ఆందోళనలో పాల్గొన్నారు.

## తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో అన్నాచెల్లెళ్లు, తల్లీకూతుళ్ల పోటీ!

తెలంగాణలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం తిమ్మయపల్లిలో తల్లి, కూతుళ్లు సర్పంచ్ పదవి కోసం పోటీ పడుతుండగా, గుమ్లాపూర్ గ్రామంలో సొంత అన్న, చెల్లెళ్లు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచారు. తిమ్మయపల్లిలో ఎస్సీ జనరల్ స్థానానికి ముగ్గురు ఒకే కుటుంబానికి చెందినవారు నామినేషన్ దాఖలు చేశారు. వీరిలో తెడ్డు శివకుమార్, ఆయన చెల్లెలు రౌట్ల స్రవంతి, పెద్దనాన్న కుమారుడు తెడ్డు రమేష్ ఉన్నారు. ఈ పోటీలో సర్పంచ్ పదవి ఎవరిని వరిస్తుందోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఇంటర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

కామారెడ్డి జిల్లాలో చిత్తడి నేలల గుర్తింపు, భూసర్వే, డ్రాఫ్ట్ నోటిఫికేషన్ తయారీపై గురువారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వన్ అధ్యక్షతన అటవీ శాఖ అధికారి నిఖితతో పాటు వివిధ శాఖల అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా, జిల్లాలోని అన్ని మండలాల్లోని సహజ, కృత్రిమ చెరువులు, కుంటలు, జలాశయాలను చిత్తడి నేలల ప్రమాణాల ప్రకారం గుర్తించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



# రెండు మండలాలుగా ఆదోని.. కొత్తగా పెద్దహరివాణం




**నమస్తే హైదరాబాద్ :** జిల్లాలో అతిపెద్ద మండలం ఆదోని. నియోజకవర్గంలోని మొత్తం గ్రామాలు ఒకే మండలంలో ఉండడంతో నిధుల కేటాయింపులో అన్యాయం జరుగుతోంది. దీంతో అభివృద్ధి అందని ద్రాక్షగా మారుతోంది. ఆదోనిని నాలుగు మండలాలుగా విభజించాలని ఇక్కడి ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదోని నుంచి విభజించి పెద్దహరివాణం కేంద్రంగా 17 గ్రామాలతో కొత్త మండలం ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆదోని జిల్లా సహా నాలుగు మండలాలుగా విభజించాలని ఆందోళన చేపట్టిన ప్రజలే.. 'పెద్దహరివాణం వద్దు.. ఆదోనిలోనే కొనసాగించాలి' అంటూ రోడ్డెక్కుతున్నారు. కొత్త మండల కేంద్రానికి ఆ గ్రామాలకు మధ్య దూరం 25-35 కిలోమీటర్లకు పైగా ఉండటమే ఇందుకు కారణం. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకుల అభిప్రాయం తీసుకోకుండా అసంబద్ధంగా విభజన చేయడంతో ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

కర్నూలు, డిసెంబరు 4: ఆదోని మండల పరిధిలో 40 పంచాయతీలు, 48 గ్రామాలు ఉన్నాయి. మండల మొత్తం జనాభా 2.15 లక్షలు. జిల్లాలోనే అతిపెద్ద మండలం ఇది. గతంలో ఆదోని మున్సిపాలిటీ, ఆదోని, కౌతాళం మండలాలు కలిసి ఆదోని అసెంబ్లీ నియోజవర్గంగా ఉండేది. 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన కారణంగా కౌతాళం మండలాన్ని మంత్రాలయం నియోజకవర్గంలో కలిపారు. ఆదోని అర్బన్, రూరల్ మండలం కలిపి నియోజకవర్గంగా ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మండలాల వారీగా వివిధ పథకాల ద్వారా నిధులు కేటాయింపులు చేస్తే ఆదోని నియోజకవర్గానికి తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. కూటమి ప్రభుత్వం జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల పునర్విభజన కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించింది. దీంతో అతిపెద్ద మండలమైన ఆదోని మండలాన్ని ఆదోని అర్బన్, ఆదోని రూరల్, పెద్దహరివాణం, పెద్దతుంబళం మండలాలుగా విభజించాలని డిమాండ్ తెరపైకి వచ్చింది. మంత్రివర్గ ఉప సంఘానికి వినతి పత్రాలు కూడా ఇచ్చారు. ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మంత్రివర్గ ఉప సంఘం ఆదోనిని రెండు మండలాలుగా విభజించి పెద్దహరివాణం కేంద్రంగా 17 గ్రామాలతో కొత్త మండలం ఏర్పాటు చేసేలా సీఎం చంద్రబాబుకు నివేదిక ఇచ్చారు. ఆ నివేదిక ఆధరంగా గత నెల 27న రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ విభజనపై ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా రాత పూర్వకంగా అందజేయాలని కలెక్టర్ సిరి పేర్కొన్నారు. గెజిట్ నోటిఫికేషన్ రావడంతో నిరసనలు వెల్లువెత్తాయి. అడ్డగోలుగా ఆదోని విభజన

ఆదోని మండలం నైసర్గిక స్వరూపం పరిశీలిస్తే.. ఆదోని కేంద్రం నుంచి తూర్పు వైపున ఆదోని-కర్నూలు వయా ఎమ్మిగనూరు, ఆదోని-గుత్తి వయా పత్తికొండ ప్రధాన రోడ్లు, పడమర వైపున ఆదోని-సిరుగుప్ప వయా పెద్దహరివాణం ప్రధాన రోడ్డు, ఉత్తరం వైపున ఆదోని-రాయచూరు వయా పెద్దతుంబళం ప్రధాన రోడ్డు, దక్షిణం వైపున ఆదోని-బళ్లారి వయా ఆలూరు ప్రధాన రహదారులు ఉన్నాయి. ఈ ఐదు రోడ్లకు 2-15 కిలోమీటర్లు దూరంలోనే గ్రామాలు ఉన్నాయి. పెద్దహరివాణం, యడవల్లి, బలదూరు గ్రామాలు మాత్రమే 23-27 కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. నాలుగు మండలాలుగా విభజిస్తే ఆదోని అర్బన్ మినహా మిగిలిన మూడు మండలాలకు ఒక్కో మండలానికి 15 గ్రామాలు వస్తాయి. పెద్దహరివాణంకు 10-12 కిలోమీటర్లు చుట్టూ ఉన్న ఆదోని, హొళగుంద మండలాలలోని గ్రామాలు కలిపి పెద్దహరివారం మండలం, పెద్దతుంబళం చుట్టూ 10-12 కిలోమీటర్ల దూరంలో ఉండే ఆదోని, పెద్దకడబూరు మండలాల్లోని గ్రామాలను కలుపుతూ పెద్దతుంబళం మండలంగా, మిగిలిన గ్రామాలు ఆదోని మండలంలోనే ఉంచి విభజన చేసి ఉంటే ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కాదు. ఇందుకు విరుద్ధంగా కొత్తగా పెద్దహరివాణం మండలం ఒక్కటే ఏర్పాటు చేయడం. ఆ మండలంలో 25-35 కిలో మీటర్ల దూరంలో ఉండే గ్రామాలకు కలపడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కొత్తగా మండలం వచ్చిందనే సంతోషం కూడా లేకుండా పోయింది.

ఆదోని జిల్లా కోసం ఉద్యమాలు ఉధృతం

ఆదోని జిల్లా సాధన ఉద్యమం ఉధృతం అవుతోంది. ఆదోని పట్టణంలో జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 19వ రోజుకు చేరుకున్నాయి. ఆదోని పట్టణంలోని కోట్ల కూడలిలో వివిధ వర్గాల ప్రజలు, మేధావులు, విద్యార్థులు రిలే దీక్షలు మద్దతు పలికారు. పశ్చిమ ప్రాంత ఐదు నియోజకవర్గ పల్లెలు సమాగ్రాభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా తోనే సాధ్యమని జిల్లా సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాదిగా ఆదోని డివిజన్ నిర్లక్ష్యానికి గురి అవుతోందన్నారు. కూటమి ప్రభుత్వం జిల్లాల పునర్విభజనకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తే ఆ సంఘానికి నేతృత్వం వహిస్తున్న మంత్రులు కనీసం ఇటువైపు కూడా రాకుండా పశ్చిమ ప్రాంత నియోజకవర్గాలైన ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ ప్రజలను మోసం చేశారని ఆందోళన వ్యక్తంచేశారు. తమ మనోభావాలను ఆకాంక్షను గౌరవించకపోవడంపై త్వరలోనే గుణపాఠం చెప్తామన్నారు. ఇదిలా ఉండగా మంత్రాలయంలో నియోజకవర్గంలోని ఆదోని జిల్లాకోసం పో రాటాలు కొనసాగాయి. విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల నాయకులతో పాటు వైసీపీ శ్రేణులు నిరసనలకు మద్దతు పలికాయి. మంత్రాలయంలోని రాఘవేంద్ర సర్కిల్‌లో నిరసనకారులు మానవహారంగా ఏర్పడ్డారు. తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

పెద్దహరివాణం మాకొద్దు

ఆదోని మండలం నుంచి పెద్దహరివాణం గ్రామాన్ని విభజించి మండలంగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆదోని మండలంలోని 16 గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మదిరె క్రాస్ వద్ద ఆదోని - శిరుగుప్ప ప్రధాన రహదారిపై చిన్నహరివాణం, మదరె, చిన్నగొనేహాళ్ గ్రామస్థులు బైఠాయించి ఆందోళన చేశారు. 16 గ్రామాల ప్రజల అభ్రియాలు తీసుకోకుండా ఆగ్రామాలను పెద్దహరివాణంలో ఎలా కలుపుతారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 35 కిలోమీటర్ల దూరంలో ఉండే గ్రామాన్ని ఎలా మండల కేంద్రంగా పరిగణిస్తారని, ఈ ఆలోచన ఎలా వచ్చిందంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదోని మండలంలోని పెద్దతుంబళం గ్రామంలో పాఠశాలలు, బ్యాంకులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలను మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిలో బైఠాయించి ఆందోళన చేపట్టారు.

# హామీ ఇచ్చారు నెరవేరుస్తారా

**నమస్తే హైదరాబాద్ :** గత సాధారణ ఎన్నికల సమయంలో రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజంపేట బహిరంగ సభలో హామీ ఇచ్చారు. ఇప్పుడు వారు ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అత్యంత క్లిష్టమైన సూపర్ సిక్స్ హామీలనే స్వల్ప వ్యవధిలో నెరవేర్చిన వీరు, ఈ హామీని కూడా కచ్చితంగా నెరవేరుస్తారని రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలలో గంపెడు ఆశలు రేకెత్తాయి. కానీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే వారికి మళ్లీ ఆశాభంగం కలిగేటట్లు కనిపిస్తోంది. చరిత్రాత్మకంగా, మౌలికవసతుల పరంగా, నైసర్గికంగా జిల్లా కేంద్రానికి అన్ని అర్హతలు కలిగిన రాజంపేట... గత పాలకుల నిర్లక్ష్యానికి గురైంది. గతంలో జగన్మోహన్‌రెడ్డి రాజంపేటకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి హోదాలో ప్రకటించి, జీఓ కూడా విడుదల చేశారు. కానీ కొద్ది రోజులకే ఆ మెడికల్ కాలేజీని మదనపల్లికి తరలించారు. దానికి ప్రతిగా రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని వైసీపీ ప్రజాప్రతినిధులు ప్రజలకు కంటి తుడుపు మాటలు చెప్పారు. కానీ సుదూర ప్రాంతమైన రాయచోటిని జిల్లా కేంద్రం చేసింది వైసీపీ ప్రభుత్వం. వాస్తవంగా రాజంపేట నియోజకవర్గం అన్ని విధాలుగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రాంతమనడంలో ఎటువంటి సందేహం లేదు. బ్రిటీషు వారి కాలం నుంచే ఇక్కడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఉంది. నవాబుల పాలనలో 1807 నుంచి 1812 వరకు రాజంపేట నియోజకవర్గంలోని పెన్నా నది ఒడ్డున ఉన్న సిద్దవటం జిల్లా కేంద్రం ఉండేది. వర్షాలు వచ్చినపుడు పెన్నా నది పొంగుతుండడంతో ఆ జిల్లా కేంద్రాన్ని అప్పట్లో కడపకు మార్చారు. క్రీ.శ 1303లో మట్లి రాజులు సిద్దవటంలో బలమైన కోటను నిర్మించుకుని అక్కడి నుంచి సుదీర్ఘకాలం పరిపాలించినట్లు చరిత్ర తేటతెల్లం చేస్తోంది. రాజంపేట నియోజకవర్గంలోని ఒంటిమిట్ట కూడా ఎంతో చారిత్రాత్మక, ఆధ్యాత్మిక నేపథ్యాన్ని కలిగి ఉంది. మహాభారతాన్ని తెలుగులో రచించిన బమ్మెర పోతన కూడా 1450 నుంచి 1510 వరకు ఒంటిమిట్టలో



నివాసం ఉన్నాడు. రాష్ట్ర విభజన తరువాత 2015లో రెండవ భద్రాచలంగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవ నిర్వహణకు ప్రభుత్వం అధికారికంగా గుర్తింపు ఇచ్చింది. పద కవితా పితామహుడు అన్నమాచార్యులు రాజంపేట సమీపంలోని తాళ్ళపాక గ్రామంలో జన్మించారు. 1408 నుంచి 1503 వరకు అన్నమయ్య తిరగాడిన రాజంపేటను కాదని అదే అన్నమయ్య పేరుతో గత పాలకులు రాయచోటిని జిల్లా కేంద్రం చేయడం రాజకీయ విశ్లేషకులను, మేధావులను, చరిత్రకారులను విస్మయానికి గురిచేసింది. రాజంపేటలో ఇప్పటికిప్పుడు జిల్లా కేంద్రం నెలకొల్పేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయి. చరిత్రను, సదుపాయాలను, నైసర్గికతను విస్మరించి సుదూర ప్రాంతాన్ని జిల్లా కేంద్రం చేసిన గత పాలకుల తప్పును సరిదిద్దడంతో పాటు, గత ఎన్నికల సమయంలో రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకోవలసిన బాధ్యత కచ్చితంగా ప్రస్తుత ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలపై ఉంది.

# ఎస్పీ బాలు విగ్రహం ఏర్పాటుపై రాద్ధాంతం తగదు



హైదరాబాద్, డిసెంబరు 4 ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం దేశం గర్వించదగిన గాయకుడని, రవీంద్రభారతిలో ఆయన విగ్రహం ఏర్పాటుపై రాద్ధాంతం చేయడం తగదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అసలు కళాకారులకు ప్రాంతాలు ఆపాదించడం సరికాదని వ్యాఖ్యానించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు భౌగోళికంగా విడిపోయినా.. తెలుగు వారంతా అన్నదమ్ముల్లా కలిసే ఉండాలని ఆకాంక్షించారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. కులం, మతం ప్రస్తావన లేకుండా బీజేపీ వారికి పూట కూడా గడవదని.. దేవుళ్ల గురించి ఒక సామెత రూపంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడితే దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారని ఆక్షేపించారు. కులం, మతం పేరిట రాజకీయాలను తెలంగాణ ప్రజలు జీర్ణించుకోరన్నారు. అసలు అభివృద్ధి గురించి బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. హైదరాబాద్ నగరానికి ఢిల్లీ తరహా పరిస్థితి రాకూడదనే హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ పాలసీతో హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గడంతో పాటుగా భూముల ధరలూ తగ్గి మధ్య తరగతి వారికి అందుబాటులోకి వస్తాయన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. హిల్ట్ పాలసీపై విమర్శలు చేయడం దారుణమని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పాటు హైదరాబాద్‌ను అడ్డగోలుగా దోచుకుంటే.. అప్పుడు బీజేపీ వాళ్లు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఔటర్ రింగు రోడ్డు వెలుపల, లోపల ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టినప్పుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎక్కడ ఉన్నాడని నిలదీశారు. కిషన్‌రెడ్డి వ్యాఖ్యలతో బీజేపీ, బీఆర్ఎసలు ఒకటేనని మరోసారి తేలిపోయిందన్నారు.

# మంత్రి నారా లోకేశ్‌కు ఘన స్వాగతం



**నమస్తే హైదరాబాద్ :** పార్వతీపురం మన్యం జిల్లాలో శుక్రవారం జరగనున్న మెగా పేరెంట్, టీచర్ మీటింగ్‌కు హాజరయ్యేందుకుగాను గురువారం నగరానికి చేరుకున్న రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్‌కు విమానాశ్రయంలో ఉమ్మడి జిల్లా నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పి.గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, కోండ్రు మురళి, టీడీపీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు గండి బాబ్జీ, సీనియర్ నేతలు దాడి వీరభద్రరావు, దువ్వారపు రామారావు, బుద్దా నాగజగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, కోరాడ రాజబాబు, పీవీజీ కుమార్, మహ్మద్ నజీర్, లొడగల కృష్ణ, మళ్ల సురేంద్ర, పుచ్చా విజయకుమార్ తదితరులు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు లాంజ్ నుంచి బయటకు వచ్చిన తరువాత పలువురు సందర్శకులు లోకేశ్‌ను కలిసి ఫొటోలు దిగారు. మరికొందరు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో పార్వతీపురం మన్యం జిల్లా భామిని బయలుదేరి వెళ్లారు.

నేడు మెగా పేరెంట్, టీచర్ మీటింగ్

తరగతుల వారీగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

సైన్స్, క్రీడా పరికరాల ప్రదర్శన

ప్రస్తుత విద్యా సంవత్సరంలో రెండోసారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల (పీటీఎం) సమావేశం జిల్లాలోని 576 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు, పదికిపైగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ పర్యాయం ప్రైవేటు విద్యాసంస్థలను మినహాయించారు. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రతి పాఠశాలలో సమావేశం ప్రారంభం కానున్నది. 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు తరగతి వారీగా విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశమవుతారు. విద్యార్థుల చదువు, హాజరు తదితర వివరాలను తల్లిదండ్రులకు వివరించి ప్రోగ్రెస్ కార్డు అందజేస్తారు. ప్రతి విద్యార్థికి సంబంధించిన అసెస్‌మెంట్ బుక్స్‌తోపాటు జవాబుపత్రాలు అందజేసి వాటి గురించి తల్లిదండ్రులకు వివరించి సూచనలు చేస్తారు. ప్రతి తరగతి గదిలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, విద్యార్థులకు సంబంధించి కొత్త టెక్నాలజీ, బాలికల రక్షణ, స్కిల్ డెవలప్‌మెంట్‌పై వీడియోలు ప్రదర్శిస్తారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, సభ్యులు, దాతలు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. తొలుత ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ప్రగతి నివేదిక సమర్పిస్తారు. విలువలతో కూడిన విద్యపై ఇద్దరు, ముగ్గురు విద్యార్థులతో నీతి కథలు, పద్యాలు చెప్పిస్తారు. అనంతరం తల్లిదండ్రులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలో సైన్స్, క్రీడా పరికరాలలు, లైబ్రరీ పుస్తకాలు, విద్యార్థులు తయారుచేసిన చార్టులతో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేస్తారు. అనంతరం మధ్యాహ్న భోజనం అందించడంతో కార్యక్రమం ముగుస్తుంది. పేరెంట్, టీచర్ సమావేశాల నిర్వహణపై అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే తల్లిదండ్రులు, దాతలు, పాఠశాల పరిధిలో ప్రజాప్రతినిధులు, అభివృద్ధికమిటీల ప్రతినిధులకు సమాచారం అందించామన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు హాజరై పిల్లల పురోగతిని తెలుసుకోవాలని, అప్పుడే వారంతా మంచి పౌరులగా ఎదుగుతారని అన్నారు.

రుషికొండలో వర్చువల్ రియాల్టీ సెంటర్

త్రీ స్టార్ హోటల్ కూడా...

రూ.90 కోట్లతో పీపీపీ ప్రాజెక్టు

వీఎంఆర్‌డీఏ ఆమోదం

మూడేళ్లలో పూర్తికి ఉత్తర్వులు

విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ)లో రూ.90 కోట్ల వ్యయంతో కొత్త ప్రాజెక్టు చేపట్టడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రుషికొండలో సంస్థకు చెందిన 2.82 ఎకరాల విస్తీర్ణంలో 'వైజాగ్ ఎక్స్‌పీరియన్స్ అండ్ వర్చువల్ రియాల్టీ ఎరీనాతో పాటు 3 స్టార్ హోటల్ నిర్మించనున్నారు. ఇందులో 360 డిగ్రీల ఇమ్మెర్సివ్ థియేటర్, మిక్స్‌డ్ రియాల్టీ ఎస్కేప్ రూమ్, థీమాటిక్ షోలు, వర్చువల్ టైమ్-ట్రావెల్ అనుభవాలు, వర్చువల్ రియాల్టీ గేమింగ్ జోన్, అక్వేరియం వంటివి యువతను ఆకట్టుకునేలా ఏర్పాటుచేస్తారు. డైవ్-ఇన్-ఫుడ్ జోన్ ప్రత్యేకంగా ఉంటుంది. అందులో యాప్ ఎనేబుల్డ్ డైనింగ్, కేఫ్‌లు, ఫుడ్ కోర్టు, ఫైన్-డైనింగ్ వంటివి ఉంటాయి. వీటికి అదనంగా 3 స్టార్ సదుపాయాలతో బడ్జెట్ హోటల్ కూడా నిర్మిస్తారని చైర్మన్ ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్‌లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ కూడా ఇచ్చినట్టు తెలిపారు. మూడేళ్లలో పూర్తి చేయాలనే గడువుతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నామని, ఇది విశాఖపట్నం ప్రజలకు, పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# జగన్‌కు తెలిసే పరకామణి చోరీ: వర్ల

**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, డిసెంబరు 4 పరకామణి కేసుపై జగన్ మాట్లాడింది చూస్తే చోరీ వ్యవహారం, అందులో భూమన, వైవీ సుబ్బారెడ్డి పాత్ర అంతా జగన్‌కు తెలిసే జరిగినట్లు అనిపిస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వెంకన్న సొమ్ము దోచేసిన రవికుమార్, తాను దొంగలించిన సొత్తులో రూ.14.5 కోట్లు తిరిగి స్వామి వారికి గిఫ్ట్‌గా రాస్తే, చంద్రబాబు ఎప్పుడైనా స్వామి వారికి అలా ఇచ్చారా అని జగన్ అనడం అతడి పిచ్చివాగుడుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు.



# కామినేని విజయ ప్రస్థానంలో మరో కీలక మైలురాయి.





**నమస్తే హైదరాబాద్ :** కామినేని విజయ ప్రస్థానంలో మరో కీలక మైలురాయి.పదేళ్లలో అత్యధిక సక్సెస్ రేటుతో 15 వేల కార్డియాలజీ, కార్డియోథోరాసిక్ చికిత్సలు. క్లిష్టమైన కేసుల్లోనూ అత్యంత నైపుణ్యంతో చికిత్సలు. అవసరమైన సందర్భాల్లో 45 నిమిషాల్లోగా ప్రైమరీ యాంజియోప్లాస్టీ అనుభవజ్ఞులైన వైద్యులు, అత్యాధునిక సాంకేతిక సంపత్తితో అద్వితీయ ఫలితాలు

విజయవాడ: కామినేని హాస్పిటల్స్ విజయ ప్రస్థానంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. గత పది సంవత్సరాలుగా గుండె చికిత్సల్లో అత్యుత్తమ సేవలను అందిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పిన కామినేని కార్డియాలజీ విభాగం.. అత్యధిక సక్సెస్ రేటుతో 15 వేలకు పైగా కార్డియాలజీ, కార్డియోథోరాసిక్ ప్రొసీజర్లను పూర్తి చేసింది. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, నగరంలోని ఇంద్రప్రస్థ హోటల్లో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎంఎస్ఎన్ పవన్ కుమార్ మాట్లాడుతూ, కామినేని హాస్పిటల్స్‌లో గుండె సమస్యల చికిత్సల్లో అరుదైన ఘనతను సాధించామని అన్నారు. గడచిన దశాబ్ద కాలంలో అత్యధిక సక్సెస్ రేటుతో 15 వేల ప్రొసీజర్లను పూర్తి చేయడం ప్రత్యేకంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. "గుండెపోటు వచ్చిన వారు, తీవ్రమైన ఛాతి నొప్పితో వచ్చిన వారు, మల్టిపుల్ బ్లాకేజీలు ఉన్న రోగులు%ౌ% ఇలా ఎవరి పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉన్నా, మా బృందం వెంటనే స్పందించి సరైన చికిత్స అందిస్తుంది. అందుకే అనేక ప్రాణాలు రక్షించగలిగాం" అని డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. "కార్డియాలజీ విభాగంలో ముగ్గురు అనుభవజ్ఞులైన కార్డియాలజిస్టులు, ఇద్దరు కార్డియోథోరాసిక్ సర్జన్ల బృందం రౌండ్ ది క్లాక్ సేవలు అందిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రతి క్షణం కీలకమే అవుతుంది. కాబట్టి, రోగి ఆసుపత్రికి వచ్చి చేరిన వెంటనే ఈసీజీ, ట్రోపో టెస్ట్, ఈకో వంటి పరీక్షలు చేసి సమస్యను త్వరగా గుర్తిస్తున్నారు. అవసరమైన సందర్భాల్లో పేషెంట్ రాగానే 45 నిమిషాల్లోపే ప్రైమరీ యాంజియోప్లాస్టీ నిర్వహిస్తున్నాం. అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, అత్యాధునిక సాంకేతిక సంపత్తి అందుబాటులో ఉండటంతో అద్వితీయ ఫలితాలను సాధిస్తున్నాం" అని డాక్టర్ పవన్ కుమార్ వెల్లడించారు. కఠినమైన కేసుల్లో టీమ్ వర్క్ ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. ప్రతీ కేసునీ ప్రత్యేకంగా చూస్తామనీ.. అత్యవసర సమయాల్లో సత్వరమే చికిత్సలందిస్తూ అత్యధిక విజయశాతాన్ని నమోదు చేయగలిగామని డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. అనంతరం, కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో అన్ని వయసుల వారిలో గుండె సమస్యలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా యువతలో హార్ట్ అటాక్ కేసులు ఎక్కువవుతున్నాయని అన్నారు. ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, నిద్రలేమి, ధూమపానం, వ్యాయామం లేకపోవడం వంటి కారణాల వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో కచ్చితమైన పరీక్షలు, సత్వర చికిత్స ఎంతో కీలకమని ఆయన చెప్పారు. కామినేని హాస్పిటల్స్‌లో అత్యాధునిక ప్రమాణాలతో రూపొందించిన క్యాత్ ల్యాబ్, ల్యామినర్ ఫ్లో ఆపరేషన్ థియేటర్లు, కార్డియాక్ ఐసీయూలు ఉన్నాయని, ఇవన్నీ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించబడినట్లు తెలిపారు. మరో కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ భరత్ మాట్లాడుతూ.. శస్త్రచికిత్సల్లో అత్యాధునిక టెక్నాలజీ వినియోగంతో చికిత్సానంతరం రోగులు వేగంగా కోలుకోగలుగుతున్నారని అన్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీలు, వాల్వ్ రీప్లేస్‌మెంట్, బైపాస్ సర్జరీలు, బాల్య హృదయ సమస్యల శస్త్రచికిత్సలను కూడా అత్యంత విజయవంతంగా నిర్వహిస్తున్నామని డాక్టర్ భరత్ తెలిపారు. ఈ విజయంలో భాగస్వాములైన కార్డియాక్ విభాగం వైద్య బృందం, సిబ్బందిని కామినేని హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ఆర్ఎస్ వర్ధన్ అభినందించారు. గుండె వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడానికి సామాజిక కార్యక్రమాలు, ఉచిత హెల్త్ క్యాంపులు, స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లు నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ అర్చన, క్లస్టర్ హెడ్ పి. సునీల్ కుమార్, మార్కెటింగ్ హెడ్ రమణారావు తదితరులు పాల్గొన్నారు....

# పొగాకు నారు యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :** విశ్వనాథ పురం లో పొగాకు నారుమడుల యాజమాన్యం, పొగాకు రైతులు నాట్లు సమయంలో పాటించవలిసిన యాజమాన్య పద్ధతులు గురించి నిర్వహించిన శిక్షణ కార్యమం లో కందుకూరు రెండవ వేలం కేంద్రం నిర్వహణాధికారిచంద్ర శేఖర్ మాట్లాడుతూ పొగాకు నారు, పంటపై మాగుడు, నారుకుళు తెగుళ్లు ఆశించకుండా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 20 గ్రాములు, ప్లాంటామైసిన్ మందును ఒక గ్రాము నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అమిష్టర్ మందును పది మిలీ. పది లీటర్ల నీటిలో కలిపి పిచికారీచేయాలన్నారు.సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ రాజ గోపాల్ మాట్లాడుతూ పొగాకు రైతులు అందరూ అంతర్జాతీయ పొగాకు మార్కెట్ ను దృష్టిలో పెట్టుకొని అందరూ మంచి యాజమాన్య పద్ధతులు పాటిస్తూ తక్కువ విస్తీర్ణం లో ఎక్కువ నాణ్యమైన పొగాకు పండించాలి అని సూచించారు.ఈకార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ గోలి వెంకటేష్ , జీపీఐ మేనేజర్ ఉన్న%శీ% శ్రీనివాస్ , రామ కృష్ణ క్షేత్ర సహాయకులు, నాగేంద్ర, రవీంద్ర, సిసింద్రీ విశ్వనాథపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధన లనుపాటించాలి.. ఆర్ టి ఓ నాగలక్ష్మి



**నమస్తే హైదరాబాద్ :** గాయత్రి డిగ్రీ కళాశాల లో ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గ పరిధిలోని స్కూల్, కాలేజీ బస్సుల డ్రైవర్ సోదరులకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమ%శీ% గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీవో టీవీ నాగలక్ష్మి గ డ్రైవర్ సోదరులకు ఈ మధ్యకాలంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వారికి వినూత్నంగా కథ పాటల రూపంలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వారికి అర్థమయ్యేలా వివరించారు. డ్రైవర్లు పిల్లలు బస్సు దిగిన తర్వాత సురక్షితంగా రోడ్డు దాటారా లేదో చూసుకున్న తర్వాత మాత్రమే బస్సులు డ్రైవ్ చేయాలని తెలియజేశారు. విద్యార్థి దశ నుంచి రహదారి భద్రత పై అవగాహన కలిగి ఉండాలని ప్రమాదంలో బారిన పడకుండా ఉండాలని ప్రభుత్వం వారు ప్రతి కళాశాల వద్దకు వెళ్లి రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని సదుద్దేశంతో కార్యక్రమం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ జె అనిల్ కుమార్ , డ్రైవర్లు ఆ డ్రైవ్ చేయడానికి ముందు ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ యొక్క ఉపయోగించే విధానాన్ని ఫైర్ సిలిండర్ హ్యామర్ యొక్క వినియోగ ఉపయోగాన్ని పిల్లలకు తెలియచేయాలని, ఎక్కువమంది డ్రైవర్లు వాహనం నడుపు సమయంలో ఒక్క చేత్తో స్టీరింగ్ ను వాడటం గమనించడం జరిగింది అలా వాహనం నడుపుట వల్ల వాహనం అదుపు తప్పి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా కందుకూరు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కోటిరెడ్డి నగర్ లో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఫైర్ సిలిండర్ వినియోగ గురించి డెమో రూపంలో ప్రదర్శి%శీ% చారు.

# ఆ మాజీ మంత్రులకు సీట్ల సర్దుబాటు జగన్ కు కష్టమే



**నమస్తే హైదరాబాద్ :** జగన్మోహన్ రెడ్డి( వైస్ పార్టీ పూర్తి ఫోకస్ పెట్టారు. అయితే ఆయన ఇప్పుడు కొందరు మాజీ మంత్రుల విషయంలో కఠినంగా ఉన్నారు. పాత స్థానాలు ఇచ్చే అవకాశం లేదని.. తాను సూచించిన చోటకు వెళ్లాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. అయితే ఇదివరకు పరిస్థితి ఉంటే అధినేత చెప్పిన మరుక్షణం వెళ్లేవారు. కానీ ఆయన మాజీ ముఖ్యమంత్రి అయ్యారు. ఆపై క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తాము వెళ్లలేమని మాజీ మంత్రులు మొండికేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు ఇలానే చెప్పి పంపించారని.. ఇప్పుడు కూడా మాపై ప్రయోగాలు ఏంటి అని మాజీ మంత్రులు అధినేతను ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే పార్టీలో కొనసాగలేమని చెబుతున్నారు. అయితే ఈ పరిస్థితి ఎదుర్కొంటున్న మాజీ మంత్రులు కూటమి పార్టీల్లో చేరలేరు. ఎందుకంటే వీరంతా అధినేత జగన్మోహన్ రెడ్డికి వీర విధేయులు. ప్రత్యర్థులపై చెలరేగిపోయేవారు. అందుకే వీరిని తీసుకునేందుకు ఏ పార్టీ కూడా ముందుకు రావడం లేదు. వైసీపీలో ఉండలేక వీరంతా రాజకీయ సన్యాసం చేసుకునేందుకు సిద్ధపడుతున్నారని తెలుస్తోంది. సొంత నియోజకవర్గంలో నో ఛాన్స్.. నెల్లూరు అంటే గతంలో గుర్తుకొచ్చే పేరు అనిల్ కుమార్ యాదవ్ అటువంటి అనిల్ ఇప్పుడు నెల్లూరు జిల్లాలో అనామకుడు. కనీసం పరిగణలో కూడా లేరు. రెండుసార్లు నెల్లూరు సిటీ నుంచి గెలిచిన ఆయన మొన్నటి ఎన్నికల్లో నరసాపురం ఎంపీ స్థానానికి పోటీ చేసి దారుణంగా ఓడిపోయారు. ఆయన ఇప్పుడు తిరిగి నెల్లూరు సిటీని కోరుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం రకరకాల పేర్లు చెప్పి అక్కడకు వెళ్లాలని సూచిస్తున్నారు. అటు ప్రకాశం, ఇటు గుంటూరులో సీట్లు ఇస్తామని చెబుతుండడంతో చాలా ఆవేదనతో ఉన్నారు అనిల్ కుమార్ యాదవ్. నెల్లూరు సిటీ ఇస్తే రాజకీయాలు చేస్తా.. లేకుంటే మానుకుంటా అన్నట్టు ఉన్నారు పక్క రాష్ట్రంలో వ్యాపారాలు చేసుకుని అప్పుడప్పుడు వచ్చి రాజకీయ నిమరులు చేసి వెలిపోతున్నారు. రాజకీయ విమర్శలు చేసి వెళ్లిపోతున్నారు.

అయ్యో విడదల రజిని మరో మాజీ మంత్రి విడదల రజిని పరిస్థితి కూడా అలానే ఉంది. 2019 ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి చిలకలూరిపేట టికెట్ కొట్టేశారు. ఎమ్మెల్యే అయిపోయారు కూడా. తరువాత మంత్రి అయ్యారు. ఒక సిట్టింగ్ మంత్రిగా ఉంటూ ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని చెప్పి జగన్ ఆమెను గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి పంపించారు. అయితే అక్కడ ఆమె దారుణంగా ఓడిపోయారు. తిరిగి చిలకలూరిపేట వచ్చి రాజకీయాలు చేసుకుంటున్నారు. కానీ ఆమెను ఇప్పుడు రేపల్లె వెళ్ళమంటున్నారు జగన్మోహన్ రెడ్డి. ఉంటే చిలకలూరిపేటలో రాజకీయం చేస్తాను తప్ప తాను రేపల్లె వెళ్లను అని తేల్చేస్తున్నారు రజని. ఆమె కూడా కూటమి పార్టీలో చేరలేక రాజకీయ సన్యాసమే శరణ్యం అని భావిస్తున్నారు. అయితే ఒక్క ఇద్దరు మాజీ మంత్రులే కాదు. అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్, జోగి రమేష్ లాంటి వారు సైతం ఇష్టం లేని నియోజకవర్గాల్లోనే కొనసాగుతున్నారు. అయితే ఇక్కడ ఒకటి గమనించుకోవాలి. ఈ నేతలంతా జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయులే. విధేయత చూపిన వారికి నచ్చిన పని చేయాలే కానీ.. ఇలా తమపై ప్రయోగం చేయడం ఏంటనేది వీరి వాదన.....

# ఏపీలో ఎస్‌హెచ్‌జీలు నిర్వహిస్తున్న మైక్రో ఎంటర్‌ప్రైజెస్ ఎన్ని?

## నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్న

**నమస్తే హైదరాబాద్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలు నిర్వహిస్తున్న మైక్రో ఎంటర్ ప్రైజెస్ ఎన్నని, ముఖ్యంగా నెల్లూరులో ఎన్ని ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆరా తీశారు. రాష్ట్రమంతటా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువుల మార్కెట్ లింకేజీలపై ప్రభుత్వం ఏవైనా అంచనాలు నిర్వహించిందా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం సాంప్రదాయ పరిశ్రమల పునరుద్ధరణ నిధి పథకం వంటి పథకాల కింద స్వయం సహాయక సంఘాల నేతృత్వంలోని సంస్థలకు మద్దతుగా కేటాయించిన నిధుల వివరాలను కోరారు. అలాగే రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలకు అందుతున్న డిజిటల్, ఆర్థిక అక్షరాస్యత శిక్షణ, అందుకోసం కేటాయించిన నిధుల వివరాలను ఆరా తీశారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభా కరండ్లాజే లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఎంఎస్ఎంఈ పరిశ్రమల రిజిస్ట్రేషన్ కోసం ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ను 01.07.2020న ప్రారంభించామని, అప్పటి నుంచి నవంబర్ 30, 2025 నాటికి ఉద్యమ్ పోర్టల్లో ఆంధ్రప్రదేశ్ లో ఎస్ హెచ్ జిల తరపున 1,30,171 మైక్రో ఎంటర్ప్రైజెస్ నమోదు అయ్యాయని తెలిపారు. ఇక నెల్లూరులో 5,198 మైక్రో ఎంటర్‌ప్రైజెస్ నమోదు అయ్యాయన్నారు.గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం దీనదయాళ్.. అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద విస్తృతమైన క్షేత్ర అధ్యయనాలను నిర్వహించిందని చెప్పారు. దీని ద్వారా ఇ-కామర్స్, ఎస్ ఏ ఆర్ ఏ ఎస్ ప్రదర్శనలు, ఇతర మార్కెటింగ్ మార్గాల ద్వారా అమ్మకాలను ప్రోత్సహించడానికి, విక్రేతలను గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటివరకు ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్) ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లో రాష్ట్రంలో 12864 మంది విక్రేతలు 31466 ప్రోడక్ట్స్‌కు రిజిస్టర్ చేసుకోగా 7114 మంది ఆన్‌బోర్డ్ అయ్యారని చెప్పారు. ఇక నెల్లూరు జిల్లాలో 541 మంది 1427 ప్రోడక్ట్స్ రిజిస్టర్ చేసుకోగా.. 260 మంది ఆన్‌బోర్డ్ అయినట్లు చెప్పారు. ఖాదీ ,గ్రామీణ పరిశ్రమల కమిషన్ ద్వారా ఎం ఎస్ ఎం ఈ మంత్రిత్వ శాఖ.. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంను అమలు చేస్తోందని, వ్యవసాయేతర రంగంలో కొత్త సూక్ష్మ సంస్థలను స్థాపించడంలో, భావి వ్యవస్థాపకులకు సహాయం చేయడం ద్వారా ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించే ఉద్దేశంతో ఈ పథకం అమలవుతోందని చెప్పారు.

# ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత.. ఎం ఎల్ ఏ ఇంటూరినాగేశ్వర రావు



**నమస్తే హైదరాబాద్ :** ,17. నెలల కాలంలో 879. మంది లబ్ధిదారులకురూ7.2 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.పట్టణం లోని పాముదు రోడ్ లో ఉన్న కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూఇప్పటివరకు 26. విడతలుగా, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం ఒక రికార్డు అన్నారు. 64. మందికిరూ 45.39 లక్షలు విలువైన చెక్కులను అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ సాధనకు ప్రత్యేకంగా అమరావతిలో సిబ్బందిని నియమించామని ఆయన చెప్పారు. పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వందలాదిమందికి.. కోట్లాది రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కందుకూరు నియోజకవర్గానికి కేటాయించిన సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, ఆయనఈ సందర్భంగా ధన్యవాదాలనుతెలియజేశారు.వైసీపీ ప్రభుత్వం హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు పేదలు నోచుకోలేద న్నారు. ఎల్ ఓ సి లు గంటల్లోనే ఇవ్వడం తమ ప్రభుత్వంలో జరుగుతుందని చెప్పారు గత ప్రభుత్వం విధ్వంసకర పాలనలో పోలీసు కేసులు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ తల్లికి వందనం స్త్రీ శక్తి పథకాలు పారదర్శకంగా అందరికీ అందిస్తున్న విధానం న భూతో న భవిష్యత్తని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు తెలిపారు. ఇలాంటి సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు మరలా తిరిగి ఆశీర్వదించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు.విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలను తెలియజేశారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం సాయంత్రం కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలపనున్న నేపథ్యంలో దానికి కృతజ్ఞతా భావంతో అశేష ప్రజానీకం విజయోత్సవ మహా ర్యాలీలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలను తెలియజేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హృదయపూర్వక అభినందనలునుతెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా ఎక్కువకాలం మనగలగాలంటే ..ప్రజల అభీష్టం మేరకు పరిపాలన చేయాలని ఆయన సూచించారు. వైకాపా ప్రభుత్వం ప్రజాభిస్టానికి వ్యతిరేకంగా వ్యవహరించడం వల్లే ప్రజా ఆగ్రహానికి గురైందన్నారు. గ్రామ సీమల అభివృద్దే ప్రధాన ధ్యేయంగా నేడు కందుకూరు పట్టణంలోని విప్పగుంట రోడ్డులో డి డి ఓ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. గ్రామ సీమల పటిష్టతకు 15.వ ఆర్థిక సంఘం నిధులు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టతకు, ఆ శాఖ ఉద్యోగుల పదోన్నతుల కల్పనకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. పవన్ పాలనలో ఈ శాఖ బలీయంగా మారిందన్నారు. ఐటీ మంత్రి లోకేష్ గారు కూడా ఆంధ్రప్రదేశ్ కు ప్రముఖ కంపెనీలు రావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి అందరూ కూటమి ప్రభుత్వానికి సహకరించాలని, ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా ,పట్టణ,మండల అధ్యక్షులు ధామల్లేశ్వరరావు, కృష్ణారెడ్డి, వివి పాలెం తెదేపా అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనరసింహం, చదలవాడ కొండయ్య, జన్గిర్ల నాగరాజు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..